# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 07, మార్చి 2026 | 16 పేజీలు



16లో

పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి.. కలెక్టర్ సందీప్‌కుమార్





# అర్హులందరికి సంక్షేమ పథకాలు అందాలి

- ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి.. - సన్నాహక సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా చూడాలని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సన్నాహాక సమావేశంలో రాష్ట్ర మంత్రులు కొండ సురేఖతో కలసి మాట్లాడుతూ ఈ నెల 6నుండి జూన్ వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు.

2లో

## హసన్‌పర్తిలో ఘోర రోడ్డు ప్రమాదం





ఇద్దరు విద్యార్థుల దుర్మరణం.. లారీని ఓవర్టేక్ చేస్తుండగా ఘటన

ద్విచక్రవాహనం ముందు బ్రేక్‌తో ఎగిరిపడ్డ విద్యార్థులు

వెనక నుండి టిప్పర్ ఎక్కడంతో నుజ్జునుజ్జైన శరీరబాగాలు

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని హసన్‌పర్తి పెద్ద చెరువు కట్ట వద్ద శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో అనంత సాగర్ ఎస్సార్ విశ్వ విద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు బిటెక్ ట్రిపుల్ థర్డ్ ఇయర్ ఇంజనీరింగ్ విద్యార్థులు అక్కడి కక్కడే మృతి చెందారు. లారీని ఓవర్ టేక్ చేస్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో వీరు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం ముందు బ్రేకు తగలడంతో ఇద్దరు విద్యార్థులు ఎగిరి కిం దపడ్డారు. దీంతో వీరు ఓవర్ టేక్ చేస్తున్న టిప్పర్ లారీ టైర్లు వీరిపై నుండి వెల్లడంతో విద్యార్థుల శరీరభాగాలు నుజ్జునుజ్జై అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు, పోలీసుల కథనం ప్రకారం... వివరాలు 2లో...

## ఎన్‌హెచ్ 163 నిర్మాణంలో నాణ్యత లోపాలు



6లో

పూర్తికాకముందే ధ్వంసమవుతున్న ఎన్‌హెచ్163

గుంతలతో కుదుపుల ప్రయాణం.. ప్రయాణికుల ఆగ్రహం...

మల్లంపల్లి, ప్రభాతవార్త, తెలంగాణను చత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో అనుసంధానించే ప్రధాన జాతీయ రహదారి ఎన్‌హెచ్163 నాలుగు లైన్ల విస్తరణ పనుల్లో నాణ్యత లోపాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## చేవెళ్ల సాక్షిగా మోసం చేసి.. ఎస్సీ ఉద్యోగులతో సన్మానాలా?



కాంగ్రెస్ పాలనలో ప్రగతి కుంటుబడింది

డైవర్షన్ డ్రీమాలో భాగమే 99 రోజుల ప్రగతి ప్రణాళిక ప్రోగ్రాం

రాష్ట్రాన్ని దోపిడి చేసిన పొంగులేటి రాజీనామా చేయాలి

ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ : చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీ ఎస్టీ ప్రజలను మోసం చేసి, ఈ రోజు ఏ ముఖం పెట్టుకొన్న శిల్పకళావేదికలో రేవంత్ రెడ్డి ఎస్సీ ఉద్యోగుల చేత సన్మానం చేయించుకుంటున్నారని డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎస్సీలకు ఏం చేశారో శిల్ప కళా వేదికగా ఎస్సీ ఉద్యోగులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 12 లక్షల ఆర్థిక సాయం,18 శాతం ప్రభుత్వ కాంట్రాక్టుల హామీలు ఏమయ్యాయో వివరణ ఇవ్వాలని రేవంత్ రెడ్డిని నిలదీశారు. శుక్రవారం హనుమకొండ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పేరుతో ప్రజల అటెన్షన్ డైవర్షన్ చేసే కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో ప్రగతే లేనప్పుడు,ప్రగతి ప్రణాళిక ఎందుకంటూ ఎద్దేవా చేశారు.

2లో

# చేవెళ్ల సాక్షిగా మోసం చేసి,ఎస్సీ ఉద్యోగులతో సన్మానాలా?

కాంగ్రెస్ పాలనలో ప్రగతి కుంటుబడింది

డైవర్షన్ డ్రీమాలో భాగమే 99 రోజుల ప్రగతి ప్రణాళిక ప్రోగ్రాం

రాష్ట్రాన్ని దోపిడి చేసిన పొంగులేటి రాజీనామా చేయాలి

ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీ ఎస్టీ ప్రజలను మోసం చేసి, ఈ రోజు ఏ ముఖం పెట్టుకొన్న శిల్పకళావేదికలో రేవంత్ రెడ్డి ఎస్సీ ఉద్యోగుల చేత సన్మానం చేయించుకుంటున్నారని డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎస్సీలకు ఏం చేశారో శిల్ప కళా వేదికగా ఎస్సీ ఉద్యోగులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 12 లక్షల ఆర్థిక సాయం,18 శాతం ప్రభుత్వ కాంట్రాక్టుల హామీలు ఏమయ్యాయో వివరణ ఇవ్వాలని రేవంత్ రెడ్డిని నిలదీశారు. శుక్రవారం హనుమకొండ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పేరుతో ప్రజల అటెన్షన్ డైవర్షన్ చేసే కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో ప్రగతే లేనప్పుడు,ప్రగతి ప్రణాళిక ఎందుకంటూ ఎద్దేవా చేశారు. రాంజీ నగర్ గ్యాంగ్ అటెన్షన్ డైవర్ట్ చేసి బంగారం ఎత్తుకోపోయినట్టు.. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజల దృష్టి మరల్చే కార్యక్రమమే ప్రగతి ప్రణాళిక కార్యక్రమమని స్పష్టం చేశారు. రెండున్నరేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రజల దృష్టిని మార్చే ప్రయత్నమే చేస్తుంది.కాళేశవరం కూల్చి పిసి ఘోష్ కమీషన్ వేసింది. విద్యుత్ కుంభకోణం జరిగిందని చెప్పి, జస్టిస్ నరసింహారెడ్డి కమీషన్ వేసి కాలయాపన చేసింది. మొబిలిటీ వ్యాలీ పేరుతో రాష్ట్ర స్థాయిని పెంచాలని చూస్తే,కేటిఆర్ గారిపై ఫార్ములా ఈ రేస్ కేసు పెట్టారు. నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని నిలదీసినందుకు హరీష్ రావు పైన కేసులు పెట్టారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సుదీర్ఘంగా ధారావాహిక లా కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు ప్రతి చేసే పనులే, 99 రోజుల ప్రణాళికలో చేయాలని చెపుతున్నారు. సానిటేషణ్, పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయడం,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం వంటి మొదలైనవి అన్ని అధికారులు రోజూ చేసే పనులు. అందుకె ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తుంది ప్రభుత్వం.కొత్తగా 99 రోజుల ప్రణాళికలో ఏముంది. కాంగ్రెస్ పాలకులు ఇంకా పరిపాలన ఎలా చేయాలో నేర్చుకోవడం లేదు. అధికారులందరూ పాలకుల చుట్టూ తిరిగేలా ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజుల కార్యక్రమం రూపొందించారన్నారు. కాంగ్రెస్ ది ప్రజాపాలన కాదు, ప్రతీకార పాలన అంటూ మండిపడ్డారు. కేసిఆర్ పదేళ్ల పాలనలో అనేక విప్లవాత్మక పథకాలు పెట్టి ప్రగతి సాధించారు. ఆనాటి ప్రగతి గురించి దేశవ్యాప్తంగా చర్చించుకున్నారు. కళ్యాణలక్ష్మి, రైతు బంధు, మన ఈరు మన బడి,మిషన్ భగీరథ, దళిత బంధు, ఇలా ఎన్నో పథకాలు కెసిఆర్ ప్రవేశపెట్టారు అని అన్నారు శుక్రవారం మానుకోటలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి వచ్చారు. కొత్వాల్ గూడలో రాఘవ కన్ స్ట్రక్షన్స్ పేరుతో గుట్టలు నాశనం చేసి కంకర సప్లయ్ చేస్తూ, రాష్ట్ర వనరులను దోచుకుంటూ ప్రగతి గురించి మాట్లాడుతారా? రాష్ట్రంలో ఇతర క్రషర్లకు వివిధ రకాలైన అనుమతులు లేవని అధికారులు నోటీసులు ఇస్తున్నారు, కానీ పొంగులేటికి చెందిన క్రషర్ కంపెనీలకు ఎందుకు ఇవ్వడంలేదు. రాఘువ కన్ స్ట్రక్షన్స్ పేరు రాసి ఉన్న కంటైనర్లకు... బిఆర్ఎస్ నాయకులు వస్తున్నారని రాత్రికి రాత్రే కలర్ వేసి తూడ్చే ప్రయత్నం చేశారు. పేర్లను తుడిచినట్టుగా, మీరు చేసిన దోపిడి తుడవలేరన్నారు. వెలుగుమట్లలో 2 వేల పేద కుటుంబాల ఇళ్లను కూల్చి రోడ్డు పై పడేశారు. 4 వేల మంది పోలీసుల సహాయంతో వెలుగుమట్లను గాజా గా మార్చారు. పేదలను పేయిడ్ బ్యాచ్, ల్యాండ్ మాఫియా అన్నారు. అలాంటి మీరు ప్రజా పాలన ప్రగతి గురించి మాట్లాడడం సిగ్గుచేటు. 300 కోట్ల విలువైన భూమిని కబ్జా చేస్తే,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకును గచ్చిబౌలి పోలీసులు అరెస్ట్ చేస్తే సిఐ ను ట్రాన్స్ఫర్ చేశారని గుర్తు చేశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమ్మక్క సారక్క జాతర పనుల కాంట్రాక్టులు తీసుకొని నాసిరకం పనులు చేసి దోచుకున్నారని విమర్శించారు. భూ భారతి పేరుతో మీ సేవ కేంద్రంగా వందల కోట్ల దోపిడి జరిగిందని జనగామలో బయటపడిందని పేర్కొన్నారు. అందుకే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలి. ప్రగతి ప్రణాళిక గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదన్నారు. ఆగస్టు 26 2023లో చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో... మల్లిఖార్జున ఖర్గేను తీసుకొచ్చి ఎస్సీ,ఎస్టీలను లను మోసం చేశారు. ఆనాడు పూజా ఒడంబడిక పేరుతో బహుజన వర్గాలను మోసం చేసినట్టే, చేవెళ్ల పేరుతో ఎస్సీ ఎస్టీలను మోసం చేశారు.ఎస్సీలకు 12 రకాల హామీలు ఇచ్చారు. 12 లక్షల ఆర్థిక భరోసా అన్నరు, ఒక్క పైసా ఇవ్వలే. రాజీవ్ యువ వికాసం అప్లికేషన్లు తీసుకొని చెత్తబుట్ట వేశారు. ఎస్సీలకు ఇల్ల స్థలాలు ఇచ్చి, 6 లక్షలు ఇస్తామని చెప్పి,ఒక్కరికీ ఇవ్వలేదు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీలకు 18 కాంట్రాక్టులు ఇస్తామన్నారు. ఎంతమందికి ఇచ్చారు? కేసిఆర్ హయాంలో వేల మంది ఎస్సీలు కాంట్రాక్టర్లు అయ్యారు. ప్రాజెక్ట్ ఇంప్లిమెంట్ యూనియన్ పేరుతో జీవో తెచ్చి కాంట్రాక్టులు పేదలకు రాకుండా దూరం చేశారు. ఈ రోజు అదే ఎస్సీ ఉద్యోగులతో శిల్ప కళా వేదికలో కృతజ్ఞత సభ పేరుతో ఎస్సీలతో సన్మానం చేయించుకుంటున్న రేవంత్ రెడ్డి,ఎస్సీ ఎస్టీలకు ఎన్ని కాంట్రాక్టులు ఇచ్చారో చెప్పాలి. ఎస్సీ కార్పొరేషన్ కింద పేదలకు 1500 కోట్లు రుణాలు ఇస్తామన్నారు.ఎంత మందికి రుణాలు ఇచ్చారో చెప్పాలి. అసైన్డ్,పోడు భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి,హైదరాబాద్ చుట్టుపక్కల ఎస్సీ భూములన్నీ రేవంత్ రెడ్డి బ్రదర్స్ కబ్జా చేస్తున్నారు. పీజీ చేస్తే లక్ష, పి హెచ్డి చేస్తే 5 లక్షలు ఇస్తామన్నారు,ఒక్క విద్యార్థికైనా ఇచ్చారా? ఒక్కరికీ ఇవ్వలే. 125 పైగా విద్యార్థులు గురుకులాల్లో చనిపోయేలా చేశారు. విదేశీ విద్యకు కేసిఆర్ ఇచ్చిన దానికంటే ఎక్కువ డబ్బు ఇస్తామన్నారు. మరో పక్క ఆకునూరి మురళితో గురుకులాలలను బంద్ చేస్తామని చెప్పిస్తున్నారు. ఆనాడు కేసిఆర్ వరంగల్ కు 4 గురుకుల డిగ్రీ కాలేజీలు తెచ్చారు.కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం గురుకుల డిగ్రీ కాలేజీలు వద్దు అంటుంది. ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేసి,ఎస్సీ ఎస్టీ బిసి పేద వర్గాల విద్యార్థులను కూలీలుగా తయారుచేయాలని కుట్ర చేస్తుందన్నారు. ఒక పక్క ఎస్సీ ఎస్టీలకు ద్రోహం చేస్తూ,మరోపక్క ఏ ముఖం పెట్టుకొని ఎస్సీ ఉద్యోగుల చేత శిల్పకళా వేదికలో ఈ రోజు సన్మానం చేయించుకున్నారని నిలదీశారు. వరంగల్ లో భద్రకాళి దేవాలయం వద్ద పేదలు హోటళ్లు పెట్టుకుంటే కుడా అధికారులు కూల్చేశారు. కానీ హైదరాబాద్ లో మల్లు రవికి అప్పనంగా 8 కోట్ల భూమిని అప్పగించారు. చెరబండరాజు కాలనీ వాసులను ఖాళీ చేపిస్తున్నట్టు, హైడ్రా అధికారులు ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతి రెడ్డి ఇంటిని ఎందుకు కూలగొట్టడంలేదు? ఖాజీపేటకు ఎన్నో సంవత్సరాల తర్వాత రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వచ్చింది.ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగం రాకుండా పోతే న్యాయం జరగదు. మహారాష్ట్ర లాతూర్ రైల్వే కోచ్ పెట్టి 70 శాతం ఉద్యోగాలు స్థానికులకు ఇచ్చారు.ఖాజీపేటలో ఎందుకు ఇవ్వరు? పివి నరసింహారావు ప్రధాని గా ఉన్నప్పటి నుండి ఇప్పటివరకు రాలేదు కానీ, కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పడి,పార్లమెంట్ లో కేంద్రంపై ఒత్తిడి తేవడం వల్ల రైల్వే కోచ్ సాధ్యమైంది. కేసిఆర్ 160 ఎకరాల భూమి ఇచ్చి రైల్వే కోచ్ ఏర్పాటుకు కృషి చేశారు. బిహార్ యుపి లో కంపెనీలు పెడితే స్థానికులకు ఉద్యోగాలు ఇస్తున్నారు. అక్కడివారికి ఇచ్చినట్టు ఇక్కడ కూడా ఇవ్వాలి అని అన్నారు. ఈ ప్రెస్ మీట్ లో మాజీ కుడా చైర్మెన్ యాదవ రెడ్డి, కార్పొరేటర్లు ఇమ్మడి రాజు, జన్ను జకర్య, గబ్బెట శ్రీను, మంద శ్యాం, జంపన్న, చక్రి, సదాంత్, పూర్ణచందర్, ప్రశాంత్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికి సంక్షేమ పథకాలు అందాలి

– ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

– సన్నాహక సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా చూడాలని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సన్నాహాక సమావేశంలో రాష్ట్ర మంత్రులు కొండ సురేఖతో కలసి మాట్లాడుతూ ఈ నెల 6నుండి జూన్ వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. మారుమూల గ్రామాల్లో వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఉపయోగంలో లేని వైద్య పరికరా లను తొలగించి అవసరమైన పరికరాలకు తగిన సిబ్బందిని నియమించి వాటిని సమర్ధవంతంగా వినియోగంలోకి తేవాలన్నారు. పాఠశాలల హనాలు ఫిట్‌నెస్ లేనియెడల కఠిన చర్యలు తీసుకోవాల న్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను అమలుపరుచే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ నెల 12న సర్పంచ్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, చైర్మన్‌లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి విధులు, బాధ్యతల పట్ల అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమ అమలు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. వేసవిలో మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని, మరామత్తు పనులు అంచనాలు ప్రభుత్వానికి పంపించాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా కృషిచేయాలని, అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పూర్తిగా కార్యక్రమ అమలులో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపి పొరిక బలరాంనాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యేలు భూక్య మురళినాయక్, దొంతి మాధవరెడ్డి, రాజేందర్ రెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాష్‌రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగల వెంకట్రామిరెడ్డి, మహబూబాబాద్ కలెక్టర్ స్నేహశబరీష్, ఉమ్మడి జిల్లాల కలెక్టర్‌లు, ఆయా శాఖల అధికారు లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# హసన్‌పర్తిలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి

ములుగు జిల్లా మంగపేట మండలం రాజ్పేటకు చెందిన షేక్ జమీల్ కుమారుడు షేక్ జునైద్ అక్రం (21) అనంతసాగర్ ఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ట్రిపుల్ థర్డ్ ఇయర్ చదువుతున్నాడు. జునైద్ అక్రం హనుమకొండలోని నయింనగర్ ప్రాంతంలో అద్దె గదిలో ఉంటూ నిత్యం తన ద్విచక్రవాహనంపై కళాశాలకు వెళ్లివస్తుంటాడు. ఈ క్రమంలోనే శుక్రవారం అనంతసాగర్ ఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న మిడ్ ఎగ్జామ్ పరీక్షలు రాసేందుకు వెళ్లాడు. ఈ క్రమంలోనే ఇదే కళాశాలలో బిటెక్ ట్రిపుల్లో థర్డ్ ఇయర్ చదువుతున్న వరంగల్ ఎల్లం బజార్కు చెందిన ఆకుతోట ఉమామహేశ్వర్ కూతురు సుప్రతిక (21) పరిచయం కావడంతో మిడ్ ఎగ్జాం పరీక్షలు రాసిన అనంతరం తిరిగి ఇద్దరు కలిసి జునైద్ అక్రం ద్విచక్రవాహనంపై కళాశాల నుండి హనుమకొండకు బయలుదేరారు. శుక్రవారం కళాశాల పరీక్షలు ముగిసిన వెంటనే అందరు విద్యార్థులు తమతమ వాహనాలపై కళాశాలకు వస్తుండడంతో కరీం నగర్‌హనుమకొండ ప్రధాన రహదారి వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. దీనికి తోడు నేషనల్ హైవే రోడ్డు పనుల కోసం మట్టి టిప్పర్ లారీలు ఈ మార్గం ద్వారానే వెల్తుంటాయి. అయితే జునైద్ అక్రం తన స్నేహితురాలు సుప్రతికతో కలిసి వస్తూ తాను నడుపుతున్న ద్విచక్రవాహనాన్ని వేగం పెంచుతూ వాహనాలను ఓవర్ టేక్ చేస్తూ వస్తున్నాడు. మార్గ మద్యలో హసన్పర్తి పెద్ద చెరువు కట్ట సమీపంలో మట్టి టిప్పర్ లారీనీ ఓవర్ టేక్ చేసే క్రమంలో ఎదురుగా



వస్తున్న ఓ ఆటో వీరి ద్విచక్రవాహనానికి తగిలింది. అప్పటికే మట్టి టిప్పర్ లారీ డ్రైవర్ రహదారి మధ్య ఉన్న తెల్లని మద్య గీతను దాటి అతను మరో వాహనాన్ని ఓవర్ టేక్ చేస్తున్నాడు. ఈ క్రమంలోనే జునైద్ అక్రం మట్టి టిప్పర్ను ఓవర్టేక్ చేసే సమయంలో ఎదురుగా వస్తున్న ఆటో వేగంగా తాకడంతో వీరు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం ముందు బ్రేక్ సడన్ గా పడింది. దీంతో ఇద్దరు విద్యార్థులు ఎగికి టిప్పర్కు ముందుబాగంలో కింద పడగా వీరిపై నుండి టిప్పర్ లారీ టైర్లు వెల్లడంతో ఇద్దరి విద్యార్థుల శరీర బాగాలు నుజ్జునుజ్జై అక్కడిక్కడే మృతి చెందారు. వీరు ప్రయాణించిన వాహనానికి చిన్న డ్యామేజ్ కూడా కాకుండా రోడ్డుపై పడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనతో సుమారు రెండు గంటల పాటు కరీంనగర్ హనుమకొండ ప్రదాన రహదారిపై ట్రాఫిక్ అం తరాయం ఏర్పడి ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ఘటన విషయం తెలిసిన ఇన్స్పెక్టర్ వట్టె చేరాలు తక్షణమే స్పందించి అడ్మిన్ ఎస్సై దేవేందర్, ఎస్సైలు శీలం రవి, సుజిత్రెడ్డితో పాటు పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేసారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు సిబ్బంది రోడ్డుపడిన విద్యార్థుల మృతదేహాలను ఎంజీఎం మార్చురికి తరలించి ట్రాఫిక్ను క్రమబద్ధీకరించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ వట్టె చేరాలు తెలిపారు.

## మట్టి టిప్పర్ లారీలతోనే ప్రమాదాలు

మండల పరిధిలో జరుగుతున్న నేషనల్ హైవే పనుల కోసం వినియోగిస్తున్న మట్టి టిప్పర్ లారీలతో నిత్యం రోడ్డు ప్రమాదాల బారిన ఎంతో మంది తమ ప్రాణాలను పోగొట్టుకుం టున్నారని బాధిత కుటుంబ సభ్యులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఎన్హెచ్ కాంట్రాక్టర్ తమ స్వలాభం కోసం డ్రైవింగ్ లైసెన్స్ ఉండి ఎటువంటి శిక్షణ అనుభవం లేని, కనీసం ట్రాఫిక్ నియమాలపై అవగాహన లేని వారిని డ్రైవర్లుగా నియమించుకోవడం వల్లే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం ఇద్దరు ఇం జనీరింగ్ విద్యార్థుల మృతికి మట్టి టిప్పర్ లారీ డ్రైవర్ ట్రాఫిక్ నియమాలు పాటించకుండా ప్రధాన రహదారిపై ఇష్టారీతిన డ్రైవింగ్ చేయడం వల్లే ప్రమాదం చోటు చేసుకుందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన ఇతర దేశాలకు చెందిన మట్టి టిప్పర్ లారీల డ్రైవింగ్ నైపుణ్యాలను, ట్రాఫిక్ నియమాలు పరిశీలించి రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న డ్రైవర్లతో పాటు వారిని పనిలో నియమించుకున్న యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని బాదితులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి ఉషు క్రీడాకారులను అభినందించిన సర్పంచ్

ధర్మసాగర్ మార్చి 6( ప్రభాతవార్త ):



సీఎం కప్ 2025 26రాష్ట్ర స్థాయి పోటీలలో హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం జడ్పీహెచ్ఎస్ సాయి పేట విద్యార్థిని విద్యార్థులు ఆలేటి నందీశ్వరి సోంపల్లి అర్జున్ కొన్నె అక్షయ దుర్గంజలి ఉషు గేమ్ లో ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారు.సాయి పేట సర్పంచ్ అడాలీ లక్ష్మి ్మ వారిని గ్రామపంచాయతీ ఆవరణలో అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.మరిన్ని క్రీడా విజయాలు భవిష్యత్తులో అందుకోవాలని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారికి సూచించారు.సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులను పంపించడంలో తర్ఫీదును ఇవ్వడంలో సాయిపేట సర్పంచ్ ఆడాలి లక్ష్మి ్మ విద్యార్థులకు చేయూతను ప్రోత్సాహాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కిజామి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ ఉషు కోచ్ మాస్టర్ గుడికందుల ధనరాజ్, కోచ్ కం మేనేజర్స్ పోలుమారి ప్రపుల్ల కుమార్ దామెర మేరీ తదితరులు పాల్గొన్నారు.

## వేలేరు మండల కేంద్రంలో రూ.30 లక్షల సీసీ రోడ్ల పనులకు శ్రీకారం



ధర్మసాగర్ /వేలేరు, మార్చి 6 (ప్రభాతవార్త)

:మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మరియు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సహకారంతో వేలేరు మండల కేంద్రంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులను వేలేరు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ బిల్లా యాదగిరి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బిల్లా యాదగిరి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్యల సహకారంతో నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. త్వరలోనే ప్రధాన రహదారి వెంట డ్రైనేజీ నిర్మాణ పనులు కూడా ప్రారంభిస్తామని చెప్పారు.వేలేరు గ్రామ అభివృద్ధి కోసం ఇప్పటికే ప్రాథమికోన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.22 లక్షలు, వీఓ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.30 లక్షల నిధులు తీసుకువచ్చి పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీకర్, జీపీ కార్యదర్శి రవికుమార్, వార్డు సభ్యులు సురేష్, సంధ్య, ప్రశాంత్, ప్రవళిక, చైతన్య, సునీల్, కాలనీ పెద్దలు వేణుగోపాల్ రెడ్డి, వీరారెడ్డి, రాజు, రవీందర్ రెడ్డి, సాంబరాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాయిని

కాజీపేట్ మార్చి06(ప్రభాత వార్త

)వడ్డేపల్లిలోని పొద్దుటూరి జువెల్ గార్డెన్స్ లో,చందుపట్ల.తులసి,తిరుపతి రెడ్డి దంపతుల కుమార్తె శృతి,వినయ్ ల వివాహ వేడుక, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు,నాయిని.రాజేందర్ రెడ్డి ఈ రోజు నియోజకవర్గంలో జరిగిన పలువురు ప్రముఖుల వివాహ వేడుకలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.ఈ వేడుకల్లో ఎమ్మెల్యే గారి వెంట



## సంధ్యారాణి కుటుంబానికి పీఆర్ ముదిరాజ్ సేవా సమితి అండగా

రాయపర్తి ప్రభాతవాస్త ఫిబ్రవరి 06

రాయపర్తి ప్రభాతవార్త ప్రతినిధి:మండలం ముదిరాజ్ మహాసభ మండల



అధ్యక్షుడు ముద్ర బోయిన వెంకటేశ్వర్లు సూచనల మేరకు పిఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా పిఆర్ సేవా సమితి సభ్యులు మండలంలోని తీర్మాలయపల్లి గ్రామానికి చెందిన చిక్కుడు సంధ్యారాణి అనారోగ్య బాధపడుతూ మృతిచెందగా వారికి చిన్న పిల్లలు ఉన్నారని తెలుసుకున్న రాష్ట్ర ముదిరాజ్ నాయకులు సిద్దిపేట మాజీ కౌన్సిలర్ పెసరు రాజన్న ముదిరాజ్ ఆదేశాల మేరకు కొంత ఆర్థిక సహాయం వారి కూతురి పేరు పైన పోస్ట్ ఆఫీస్ లో జమ చేయడం జరిగింది దీనికి సంబంధించి రాష్ట్ర నాయకులు పిఆర్ సేవా సమితి అధ్యక్షుడు పెసరు రాజన్న ముదిరాజ్ , జిల్లా కమిటీ పులిసదానందం సింగారపు రామకృష్ణ అమ్మగారు శ్యామ్ జిర్ర కుమార్ కే లోకేశ్వర్ బోడ కుమార్ అబ్బరమైన రాజు నీల ప్రసాద్ దండు చిరంజీవి చెవ్వ యాకయ్య చెవ్వ కాసినాదం హేమలత కనుకుట్ల మంజుల అశోక్ గుంటుక యాకయ్య జంగిలి నరేష్ ముద్రబోయిన సుధాకర్ అంబటి కుమార్ మహేందర్ సురేష్ చెవ్వ సతీష్ , గ్రామ ముదిరాజ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతులలో పూల సాగుపై రైతులకు శిక్షణ

ఆత్మకూర్, ప్రభాత వార్త మార్చి 6:

ఆత్మకూర్ మండలం అక్కంపేట గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆధునిక పద్ధతులలో పూల సాగుపై రైతులకు శిక్షణ కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యాన శాఖ అధికారి జి. అనసూర్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులకు ఉద్యాన శాఖ ద్వారా అందించే వివిధ రకాల సబ్సిడీ పథకాల వివరాలను తెలియజేశారు. రైతులు ఆయిల్ పామ్, కూరగాయలు, పూలు తదితర ఉద్యాన పంటలను సాగు చేస్తే మంచి దిగుబడులు సాధించి ఆదాయాన్ని పెంచుకోవచ్చని సూచించారు.ఉద్యాన శాస్త్రవేత్త జి. వేణుగోపాల్ మాట్లాడుతూ పూల సాగులో పాటించాల్సిన ఆధునిక పద్ధతులు, సస్యరక్షణ చర్యలు మరియు పంటల సంరక్షణపై రైతులకు వివరించారు.గ్రామ సర్పంచ్ ముద్దం సాంబయ్య మాట్లాడుతూ శాస్త్రవేత్తలు సూచించిన ఆధునిక పద్ధతులను పాటిస్తూ ఉద్యాన పంటలు సాగు చేస్తే రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని తెలిపారు. అలాగే ఉద్యాన శాఖ ద్వారా అందించే అన్ని రకాల రాయితీలను గ్రామంలోని రైతులు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి బి. మానస, ఉద్యాన శాఖ విస్తరణ అధికారి దేవేందర్, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్లు ప్రవీణ్, రంజిత్, భరత్, రైతులు పెండ్లి రమేష్, ముస్కూ ఇందిర, ఎరుకల మల్లారెడ్డి, కడుదుల రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 63వ డివిజన్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం

కాజీపేట్ మార్చి06(ప్రభాత వార్త)

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 63వ డివిజన్లోని వెంకటలక్ష్మి ్మ కూరగాయల మార్కెట్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులతో ప్రతిజ్ఞ చేయించిన 63 డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజాలి తో పాటు మార్కెట్ చైర్మన్ నిషాని, బిక్షపతి, ఏసు నాదం, విజయ్, చిన్న, సానిటరీ, ఇన్స్పెక్టర్, కర్ణాకర్, డివిజన్ జవాన్లు, సురేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

ఐనవోలు,ప్రభాతవార్త



మండలంలోని రెడ్డిపాలెం గ్రా మంలో గల సెంటెన్స్ పాఠశా లలో పదవ తరగతి విద్యార్థు లకు ఏ7 ఫౌండేషన్ వ్యవస్థా పక అధ్యక్షులు బరిగెల అర వింద్ ఆధ్వర్యంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జనగాం జిల్లా అధ్యక్షులు మాదారపు విజయ్ కుమార్ విద్యార్థులకు పరీక్ష కిట్లను పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడా రు.విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా ప్ర శాంత వాతా వరణంలో పరీక్షలు రాయాలన్నారు.ఈ మేరకు విద్యా ర్థులకు శుభా కాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో సెంటెన్స్ పాఠ శాల ప్రిన్సిపల్ సిస్టర్ లింగా రెడ్డి స్రవంతి, ఉపాధ్యాయ బృందం,ఏ7ఫౌండేషన్ స భ్యులు ఆరూరి పృథ్వీ,గోకల కన్నయ్య,మాగి వంశీ,మార పెల్లి అభిషేక్,యాకర అర వింద్,యువకులు తదితరులు ఉన్నారు.

## ముందస్తు బుకింగ్ పేరుతో బురిడీనిందితుడి అరెస్ట్

రిమాండ్ కు తరలింపు

మార్చి 06, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:బాలాజీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అనే ఆఫీసు మాదాపూర్ లో జూబ్లీ ఎంక్లేవ్ ఏరియాలో ఉంది. దీనిలో సోలిపేట ప్రభాకర్ రెడ్డి 2018లో 68!! వాటాతో కొనుగోలు చేయడం జరిగినది. ఇతనితో పాటు 32!! వాటా తో కోడూరు లక్ష్మి ్మ అనే ఆమె ఇతనితో పాటు పార్ట్నర్షిప్ కలదు. ఈ ఇద్దరు గుండ్ల పోచంపల్లి ఏరియాలో ఎస్ వి బి వైభవ్ ప్రాజెక్టు పేరుతో సెవెన్ ఫ్లోర్స్ లో మొత్తం 164 అపార్ట్మెంట్లు కడుతున్నామని, దానికి ముందుగా బుక్ చేసుకుంటే తక్కువ ధరకు ఇస్తామని మోసపు మాటలు చెప్పి బాధితులు దగ్గర నుండి పెద్ద




ఎత్తున డబ్బులు వసూలు చేసి మోసానికి పాల్పడ్డారు. ఇదే క్రమంలో హనుమకొండ ఏనుగుల గడ్డకు చెందిన బాధితురాలు అయిన బందెల్లి స్వర్ణ దగ్గర ముందస్తు బుకింగ్ పేరుతో తక్కువ ధరకు ఇస్తామని మాయమాటలు చెప్పి నమ్మబలికి రెండు అపార్ట్మెంట్లు తీసుకొనుటకు బుకింగ్ చేసుకుని ఆమె వద్ద నుండి సుమారు 81 లక్షలు రూపాయలు డబ్బులు తీసుకొని ఇప్పటివరకు ఎటువంటి వర్క్ మొదలు పెట్టకుండా మోసం చేశారు. బందెల్లి స్వర్ణ ఫిర్యాదు మేరకు శుక్రవారం బాలాజీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పార్ట్నర్ సొలిపేట ప్రభాకర్ రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగినదని హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు శిక్ష

కాజీపేట్ మార్చి06(ప్రభాత వార్త)

వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీస్ ఆదేశాల మేరకు, రాయల ప్రభాకర్ రావు అడిషనల్ డీసీపీ(ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్) సూచనల మేరకుటి,సత్యనారాయణ ఏసీపీ వరంగల్ ట్రాఫిక్ పర్యవేక్షణలో కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిఐ,పి.వెంకన్న పరిధిలో 18 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వ్యక్తులు పట్టుపడగా అందులో ముగ్గురు వ్యక్తులు మోతాదు కు మించి మద్యం సేవించిగా వారిని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచుగా, ముగ్గురు వ్యక్తులు,బత్తుల,దిలీప్,శివరాత్రి,రాజు, అంబాల,రాజు కు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్.ఫాతిమా చిన్నప్ప, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో రెండు రోజుల జైలు శిక్ష విధించగా వారిని హుజురాబాద్ సబ్ జైలుకు పంపించారు.




## మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

### పలిమెల మండల అభివృద్ధికి రూ. 50 లక్షల నిధుల మంజూరు

**పలిమెల, మార్చి 6, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో శుక్రవారం పండుగ వాతావరణం నెలకొంది. మండలంలోని లెంకలగడ్డ గ్రామంలో సర్పంచ్ కోయాల్కర్ మంజుల ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి ఘనంగా క్షీ రాభిషేకం నిర్వహించారు. పలిమేల మండలంలోని ముస్లిం మరియు క్రైస్తవ సోదరుల చిరకాల కోరికను నెరవేరుస్తూ, మసీదులు మరియు చర్చిల అభివృద్ధి కోసం మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ప్రార్థనా మందిరాల మరమ్మతులు, మోలిక సదుపాయాల కల్పన కోసం రూ. 50 లక్షల ప్రత్యేక నిధులను మంజూరు చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోయాల్కర్ మంజుల మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు మైనార్టీల సంక్షేమం కోసం భారీగా నిధులు కేటాయించడం శుభపరిణామమని కొనియాడారు. మండలంలోని ముస్లిం, క్రైస్తవ సోదరులందరి తరపున మంత్రి శ్రీధర్ బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, పాస్టర్లు, క్రైస్తవ మత ప్రతినిధులతో పాటు స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు మహాదేవపూర్ పరిధిలో విద్యుత్ కోత

**మహాదేవపూర్, మార్చి 6, ప్రభాతవార్త**

మహాదేవపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ అధికారులు కీలక విజ్ఞప్తి చేశారు. సబ్‌స్టేషన్ పరిధిలోని బొమ్మాపూర్ ఫీడర్ పరిధిలో ఉన్న 11కేవీ విద్యుత్ లైన్లకు అత్యవసర మరమ్మత్తులు చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఉదయం 8:00 గంటల నుండి 11:00 గంటల వరకుబొమ్మాపూర్ ఫీడర్ పరిధిలోని గ్రామాలు మరియు అనుబంధ ప్రాంతాల్లో లైన్ల నిర్వహణ మరియు మరమ్మత్తు పనుల దృష్ట్యా మూడు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, కావున వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి తమ పనులను ముందే ప్రణాళిక చేసుకోవాలని అధికారులు కోరారు. విద్యుత్ శాఖ సిబ్బందికి వినియోగదారులు సహకరించవలసిందిగా కోరడమైనది.

## ఘనంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభం

**పలిమెల, మార్చి6, ప్రభాత వార్త**



మండల కేంద్రంలో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఘనంగా పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత–తిరుపతి ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను పారిశుద్ధ్య సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగులు కలిసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జవ్వాజి పుష్పలత–తిరుపతి మాట్లాడుతూ..గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమమే ధ్యేయం

### కాటారం మసీదుల అభివృద్ధికి రూ. 2.15 కోట్ల నిధులు

### మంత్రి శ్రీధర్ బాబు, అజారుద్దీన్‌ల చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం

**కాటారం, మార్చి 6, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులను మంజూరు చేసింది. రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ చొరవతో మండలంలోని ఏడు మసీదులు మరియు షాదీఖానా భవన నిర్మాణానికి నిధులు విడుదలయ్యాయి. ఈ సందర్భంగా కాటారం మండలకేంద్రంలోని జామియా మసీదులో మైనార్టీ సోదరులు, కాంగ్రెస్ నాయకులు మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి తమ కృతజ్ఞతలు చాటుకున్నారు. మండలంలోని వివిధ మసీదుల అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం నుంచి మొత్తం 2 కోట్ల 15 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. కాటారం హెడ్ క్వార్టర్ మసీదుకు రూ.30 లక్షలు, చింతకాని మసీదుకు రూ.30 లక్షలు, ఇబ్రహీంపల్లి మసీదుకు రూ.30 లక్షలు, దేవరాపల్లి, గంగారం, విలాసాగర్ మసీదులకు కలిపి రూ.75 లక్షలు, కాటారంలో ముస్లిం మైనార్టీల కోసం షాదీఖానా (కమ్యూనిటీ హాల్) నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేశారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా పేరుగాంచిన మంత్రి శ్రీధర్ బాబు మరియు శీను బాబులు మైనార్టీల విన్నపాలను ఆలకించి, తక్షణమే స్పందించి నిధులు మంజూరు చేయించడం పట్ల మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మతం, కులం అనే తేడా లేకుండా నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రికి తామంతా రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత గురువు మీర్జా సిద్దిక్ బేగ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్ అలాగే వివిధ మసీదుల ప్రెసిడెంట్లు ఎస్.కె. అమీర్, ఎండి. అంజాత్ ఖాన్, ఎండి. మునీర్, ఎండి. అక్బర్, ఎండి. నయీమ్, ఎండి. ఖాలిక్, ఎండి. సలావుద్దీన్ మరియు మైనార్టీ నాయకులు చోటా మియా, దాదా మియా, గౌస్, మహమూద్, రావు ఖాన్, కలీమ్, సలీమ్, హుస్సేన్ ఖాన్, చాంద్, నసీర్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గంగారంలో ముమ్మరంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

### ప్రభుత్వ కార్యాలయం శుభ్రం చేసిన ప్రజాప్రతినిధులు

**కాటారం, మార్చి 6, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రారంభమైన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గంగారం గ్రామ పంచాయతీలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణను మరియు పరిసరాలను ప్రజాప్రతినిధులు స్వయంగా క్లీన్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండం శోభరాణి, ఉపసర్పంచ్ ములకళ్ల నగేష్, పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్, మరియు వార్డు సభ్యులు మహేందర్, సరోజన తదితరులు పాల్గొన్నారు. మొదటి థీమ్‌లో భాగంగా గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు మరియు బహిరంగ ప్రదేశాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి, బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా సీజనల్ వ్యాధుల బారి నుండి రక్షణ పొందవచ్చని సర్పంచ్ బండం శోభరాణి ఈ సందర్భంగా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. రాబోయే 99 రోజుల్లో విద్య, వైద్యం, వ్యవసాయం మరియు సంక్షేమ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రజాప్రతినిధులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రభుత్వ కొలతల ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలి

### పనులు పరిశీలించిన ఏఈ సందీప్

### పాల్గొన్న సర్పంచ్ ఎల్పుల సరిత

**మహాదేవపూర్, మార్చి 6, ప్రభాతవార్త**



మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సర్పంచ్ ఏల్పుల సరిత, ఉప సర్పంచ్ లచ్చిరెడ్డితో కలిసి పనులు ప్రారంభించారు. లబ్ధిదారులు తమ ఇళ్ల స్థలాల్లో ముగ్గులు పోసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ సందీప్ నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం ఇళ్లను నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. పంచాయతీ కార్యదర్శి స్వాతి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిదినేపల్లిలో ఘనంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రారంభం

### 99 రోజుల యాక్షన్ ప్లాన్‌తో పల్లె ప్రగతికి శ్రీకారం

**కాటారం, మార్చి 6, ప్రభాత వార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా, చిదినేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత లక్ష్యంగా ఈ 99 రోజుల ప్రణాళికను రూపొందించారు. కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు చిదినేపల్లి ప్రైమరీ స్కూల్, అంగన్వాడీ కేంద్రం, గ్రామపంచాయతీ కార్యాలయంతో పాటు దంతాలపల్లి ప్రైమరీ స్కూల్ పరిసరాల్లో పారిశుధ్య పనులు నిర్వహించారు. పాఠశాలల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను, పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని స్వచ్ఛందంగా తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామస్తులందరూ భాగస్వాములై ఈ 99 రోజుల యాక్షన్ ప్లాన్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన అధ్యాపకురాలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవేందర్, టీఏ రవి, ప్రతాపగిరి ఫీల్డ్ అసిస్టెంట్ బందెల స్వామి, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మార్చి 6 నుండి జూన్ 12 వరకు ఐదు దశల్లో పది ప్రధాన అంశాలపై ఈ ప్రగతి ప్రణాళిక అమలవుతుందన్నారు. ఇందులో భాగంగా పారిశుధ్యం, విద్య, వైద్యం, మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

### ప్రారంభించిన సర్పంచ్ హసీనాబాను

**మహాదేవపూర్, మార్చి 6, ప్రభాతవార్త**



మహాదేవపూర్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహాదేవ పూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పారిశుద్ధ్య శానిటేషన్ పనులు చేపట్టారు. ఉప సర్పంచ్ శ్రీజ, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు పోసాల హరీష్, గడ్డం స్వామి, అస్సర్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు పరీక్ష ప్యాడ్లు పెన్నుల పంపిణీ

నల్లబెల్లి, మార్చి 6, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయ పదవ తరగతి బాలికలకు తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య తో పాటు ఎమ్మార్పీఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు పరికిరత్నం పరీక్షా ప్యాడులు పెన్నులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా వేర్లు ఎంత చేదుగా ఉంటాయో దాని ఫలాలు అంత మధురంగా ఉంటాయని వారు గుర్తు చేశారు. సమాజంలో గుర్తింపు హోదా లభించాలంటే కేవలం విద్య ఒక్కటే ప్రధానమైనటువంటిదని వారు గుర్తు చేశారు. విద్యార్థులు లక్ష సాధన వైపు అడుగులు వేసి కష్టపడి ఇష్టంగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు సూచించారు. విద్యను అభ్యసించిన పాఠశాలలకు విద్యా బోధించిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావడం కోసం ప్రతి విద్యార్థి నిరంతరం కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి మేధావులను సంఘసంస్కర్తలను విద్యావంతులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడి సమాజానికి విరివిగా విశిష్ట సేవలందించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం 49 మంది పదవ తరగతి బాలికలకు పరీక్షా ప్యాడులు పెన్నులు ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థులకు చేయూత నందించిన బట్టు సాంబయ్య పరికిరత్నములను పాఠశాల ప్రత్యేక అధికారి ఆవుల సునీత ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు అభినందించడం తోపాటు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

నల్లబెల్లి, మార్చి 6, ప్రభాతవార్త



మండలంలోని రేలకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘుపతిరావు తల్లి ప్రమీల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శుక్రవారం పరామర్శించారు. ముందుగా మృతదేహంపై పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారి శేఖర్ గౌడ్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోతి చరణ్ సింగ్, నాయకులు పోలు దాసరి శ్రీనివాస్ మాలోత్ ప్రతాప్ సింగ్ స్థానిక నాయకులు కార్యకర్తల. తదితరులు పాల్గొన్నారు.

## మహా మృత్యుంజయ అవతారంలో రాజరాజేశ్వరుడు

నల్లబెల్లి, మార్చి 6, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శశిర ఋతువు పాల్గొనమాస బహుళ తదియ శుక్రవారం ( సంకటహర చతుర్థి ) సందర్భంగా ఆ రాజరాజేశ్వరుడు మహామృత్యుంజయనిగా భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయ అర్చకులు పెందోట మురళీమోహన్ ఆచారి స్వామివారని మహా మృత్యుంజయునిగా అలంకరించడంతోపాటు బాలా త్రిపుర సుందరీ దేవి. పార్వతి మాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయములో కొలువుదీరిన సకల దేవతలకు సైతం ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. సంకటహర చతుర్థి సందర్భంగా భక్తులు వేకువజాము నుండి దేవతామూర్తులను దర్శించుకున్నారు.

## ఐసిడిఎస్ సూపర్వైజర్‌గా హేమలత

నల్లబెల్లి, మార్చి 6, ప్రభాతవార్త



నల్లబెల్లి సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ గా కె హేమలత గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో నల్లబెల్లి సెక్టర్ సూపర్వైజర్ గా పనిచేసిన అరుణ బదిలీపై నర్సంపేట సెక్టార్కు వెళ్లడంతో ఆమె స్థానంలో సంబంధిత శాఖ ఉన్నతాధికారుల ఆదేశానుసారము నల్లబెల్లి సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ గా బాధ్యతలు చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు అదేవిధంగా రుద్రగూడెం సెక్టర్ సూపర్వైజర్ గా అదనపు బాధ్యతలు సైతం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

## ప్రజాపాలన కార్యక్రమాలు ప్రారంభం

నల్లబెల్లి, మార్చి 6, ప్రభాతవార్త



ప్రజా పాలన 99 రోజుల కార్యాచరణ ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నల్లబెల్లి మండలం లో శుక్రవారం ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం 99 రోజులు కొనసాగుతుందని ఆయా గ్రామాల సర్పంచులు సంబంధిత శాఖ పంచాయతీరాజ్ ఉన్నతాధికారుల ఆదేశానుసారము నిర్వహించనున్నట్లు వారు తెలిపారు ముందుగా గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయంలోని సిబ్బంది చేత ఉద్యోగుల చేత ప్రగతి ప్రణాళిక 2026 కార్యక్రమం పై సర్పంచులు ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల కేంద్రంలో మెగా వైద్య శిబిరం

నల్లబెల్లి, మార్చి 6, ప్రభాతవార్త

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నల్లబెల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నేడు (శనివారం) ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి పి.బి ఆచార్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో స్త్రీ వైద్య నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు, కంటి చూపుకు సంబంధించిన వైద్య నిపుణులు, ఎముకల వైద్య నిపుణులు, దంతాల వైద్య నిపుణులు, జనరల్ మెడిసిన్ వైద్యులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద జిల్లా వైద్యాధికారి సాంబశివరావు. జిల్లా ఉప వైద్యాధికారి ఐ ప్రకాష్ లు ముఖ్యఅతిథి లుగా పాల్గొంటారన్నారు. ఈ శిబిరంలో ఉచితంగా రక్త నమూనాలు స్వీకరించి మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు.

## బాధితున్ని పరామర్శించిన గటిక అజయ్‌కుమార్

నెక్కొండ, మార్చి 6, ప్రభాతవార్త



ఇటీవల బైక్ ఆక్సిడెంట్ అయ్యి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వెంకటాపురం మాజీ వార్డు సభ్యులు గుండెబోయిన ఐలయ్యని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మాజీ ట్రిబ్యునల్ సభ్యులు, మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ పరామర్శించారు. ఆయనతో పాటు మాజీ జడ్పీటీసీ లావుడ్య సరోజహరికిషన్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, మాజీ సర్పంచ్ బొల్లెబోయిన వీరస్వామి, మాజీ సర్పంచ్ వడ్డే సురేష్, మాజీ సర్పంచ్ రవి, గ్రామపార్టీ అధ్యక్షులు అనిల్,వార్డు సభ్యులు సోలేటి రవికుమార్,బీఆర్ఎస్ యువ నాయకులు బొల్లెపెల్లి శ్రవణ్ కుమార్,తిప్పని సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 99 రోజుల ప్రగతి ప్రణాళిక

నర్సంపేట, మార్చి 6, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గంధం నరేందర్ గుప్తా శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మార్చి 6 నుండి జూన్ 12 వరకు కొనసాగే ఈ 99 రోజుల ప్రణాళిక ద్వారా కళాశాలలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా రోజువారి ప్రణాళికలను రూపొందించి విభాగాల వారిగా వర్గీకరించి క్రింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ప్రతి ఒక్కరి బాధ్యతలను,విధులను కూలంకుశంగా వారికి విశ్లేషణ చేసి అవగాహన కల్పించారు. అందులో భాగంగా మొదటి రోజున కళాశాల ఆవరణలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి తదుపరి కార్యాచరణను ఉన్నత విద్యా కమిషనర్ యొక్క ఆదేశానుసారం రోజువారి ప్రణాళికలను రూపొందించి వివరించారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలతో ఈ 99 రోజుల ప్రణాళికను విజయవంతంగా పూర్తి చేయడం. సిబ్బంది, విద్యార్థులకు మార్గదర్శకాలను జారీ చేశారు.

## విద్యార్థులు చట్ట పరిధిలో తమ దినచర్యను కొనసాగించాలి

నర్సంపేట, మార్చి 6, ప్రభాతవార్త



విద్యార్థులు చట్టపరిధిలో తమ దినచర్యను కొనసాగిం చాలని న్యాయవాదులు దొంతి సాంబయ్య అన్నారు. తాలూకా లీగల్ సర్వీసెస్ అథారిటీ నర్సంపేట ఆధ్వర్యంలో బాలాజీ కళాశాలలో లీగల్ అవేర్నెస్ క్యాంపు నిర్వహించారు. ఈ యొక్క సమావేశం కాలేజీ హెచ్ఓడి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన న్యాయవాదులు దొంతి సాంబయ్య,మోటూరి రవి,టి సునీత,ఏ సుధీర్,జీ కిరణ్ మాట్లాడుతూ ఈరోజుల్లో విద్యార్థులు తప్పుడు వ్యసనాలకు అలవాటు పడి కొన్ని కొన్ని కేసులలో ఇన్వాల్వ్ అవుతున్నారని అట్టి కేసులకు విద్యార్థులు దూరంగా ఉండి వారి బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని తెలిపారు.ఎక్కువగా సైబర్ క్రైమ్స్,డ్రంక్ అండ్ డ్రైవ్ అదే విధంగా మత్తు పానీయాలకు అలవాటు పడుతూ తమ జీవితాలను అన్యాయం చేసుకుంటున్నారని తెలిపారు.కొన్ని కొన్ని సందర్భాలలో తెలిసో తెలియకో తప్పులు చేసి ఫోక్సో కేసులలో కూడా ఇన్వాల్వ్ అవుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఒకసారి ఒక విద్యార్థి మీద కేసు నమోదు అయితే అది తన తనతో పాటు తన కుటుంబాన్ని కుటుంబాన్ని మొత్తం ఇబ్బందులకు గురి చేస్తుందని కాబట్టి విద్యార్థులు చట్టపరంగా చట్ట పరిధిలో జీవించి మంచి భారత పౌరులుగా ఎదగాలని ఈ సమాజానికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజీ యజమాన్యం లీగల్ సర్వీస్ అథారిటీ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొని విజయవంతం చేశారు.

## వదూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపిపి

నెక్కొండ, మార్చి 6, ప్రభాతవార్త



మండలంలోని తోపానపెల్లి గ్రామానికి చెందిన వర్రె మల్లేష్ కుమార్తె వివాహానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మాజీ ట్రిబ్యునల్ సభ్యులు, మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించారు. ఆయనతో పాటు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సంగని సూరయ్య, వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మాజీ మార్కెట్ఫైడ్ డైరెక్టర్ సులం రాజి రెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, మాజీ ఉప సర్పంచ్ దేవనబోయిన వీరబద్రం, బిఆర్ఎస్ మండల నాయకులు కారింగుల సురేష్,మాజీ సర్పంచ్ వడ్డే సురేష్,మాజీ సర్పంచ్ బొల్లెబోయిన వీరస్వామి,మాజీ సర్పంచ్ మాదాసు రవి, మాజీ ఉప సర్పంచ్ గుంటుక నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికకు వేగం

### 99 రోజుల కార్యాచరణపై కలెక్టర్ దివాకర్ టి.ఎస్. వివరాలు.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై మహబూబాబాద్ ఐడీఓసి కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాల సన్నాహక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుకు చేరేలా అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ క్రమంలో ములుగు జిల్లాలు అమలు చేస్తున్న కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మంత్రులకు వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలకు చర్యలు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలులో ములుగు జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. తెలిపారు. మహబూబాబాద్‌లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లాల సన్నాహక సమావేశంలో ఆయన ములుగు జిల్లాకు సంబంధించిన కార్యాచరణను వివరించారు. ములుగు జిల్లాలో 99 రోజుల పాటు జరిగే ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల రోజువారీ షెడ్యూల్ సిద్ధం చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో శానిటేషన్ పనులు, పెండింగ్ ఫైళ్ల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.జిల్లాలో షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ను త్వరితగతిన పూర్తి చేస్తున్నామని చెప్పారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయ ఆవరణలను





శుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ములుగు ఏరియా ఆసుపత్రిలో ఆధునిక పరికరాలతో వైద్య సేవలు అందిస్తున్నామని, ఇటీవల రెండు క్యాన్సర్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు.జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ పై పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పర్యాటక, అటవీ ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నామని పేర్కొన్నారు. యువతలో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ములుగు నియోజక వర్గానికి మొత్తం 5,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, అందులో 1,700 ఇళ్లు స్లాబ్ స్థాయికి పూర్తి అయ్యాయని చెప్పారు. మిగిలిన ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి మార్చి 31 నాటికి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.ఉపాధి హామీ పథకం నిధులతో కొత్త అంగన్‌వాడీ భవనాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. పాఠశాలల్లో స్టోర్ రూమ్‌లుగా ఉపయోగిస్తున్న గదులను ఖాళీ చేసి విద్యార్థుల వినియోగానికి తీసుకురావాలని చర్యలు చేపడుతున్నామని చెప్పారు.అలాగే ములుగు జిల్లాలో టాస్క్ సెంటర్ ద్వారా యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ అందిస్తూ, జాతీయ స్థాయి కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని కలెక్టర్ వివరించారు.ఈ సమావేశానికి రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావు, శాసన సభ్యులు మురళీ నాయక్, దొంతి మాధవరెడ్డి, రాజేందర్ రెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి,వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగల వెంకట్రామిరెడ్డి, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై పెనాల్టీ, వడ్డీ ఎత్తివేయాలి

### బాదం ప్రవీణ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** డిఫాల్ట్‌గా గుర్తించిన రైస్ మిల్లర్లపై విధించిన 25 శాతం పెనాల్టీతో పాటు 12 శాతం వడ్డీని ప్రభుత్వం ఎత్తివేయాలని రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ కోరారు.డిఫాల్ట్ జాబితాలో ఉన్న నేపథ్యంలో సివిల్ సప్లై అధికారులు కేసులు పెడతారనే భయంతో కరీంనగర్ జిల్లా కేశవపట్నానికి చెందిన బాలాజీ ఇండస్ట్రీస్ యజమాని తనుకు సురేష్ భార్య తనుకు స్వప్న శుక్రవారం ఉదయం ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం బాధాకరమని తెలిపారు. విషయం తెలుసుకున్న ఆయన కరీంనగర్ చేరుకుని స్వప్న మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఘటనకు గల కారణాలను తెలుసుకున్నారు.

**ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ..** డిఫాల్ట్ జాబితాలో తమ రైస్ మిల్లు ఉందనే భయంతో స్వప్న ఆత్మహత్యకు పాల్పడడం తీవ్ర విచారకరమని అన్నారు. స్వప్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. గత ప్రభుత్వం తీసుకున్న కొన్ని నిర్ణయాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మార్చినట్లే, రైతులు–ప్రభుత్వం మధ్య వారధిగా ఉన్న రైస్ మిల్లర్ల సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు.డిఫాల్ట్ రైస్



మిల్లర్లపై విధించిన 25 శాతం పెనాల్టీతో పాటు 12 శాతం వడ్డీని వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజాస్వామ్య పాలనలో ఉరిశిక్ష ఖైదీలకే క్షమాభిక్షలు ఇస్తున్న సందర్భంలో, రైతులు మరియు ప్రభుత్వానికి వారధిగా ఉన్న రైస్ మిల్లర్లపై ఇంత కఠిన వైఖరి సరికాదని పేర్కొన్నారు. ఇప్పటికైనా డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై విధించిన ఆంక్షలను ప్రభుత్వం ఎత్తివేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనెల రవీందర్, కార్యదర్శి సత్యనారాయణ, ములుగు జిల్లా రైస్ మిల్లర్లు రామిని శ్రవణ్ కుమార్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.

### రాయినిగూడెం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన.

**ములుగు ప్రభాత వార్త,** విద్యార్థులు మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని ములుగు ఎస్సై యు.ఉపేందర్ రావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మాదకద్రవ్యాల



నిరోధక కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో రాయినిగూడెం తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ములుగు ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్ రావు విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. విద్యార్థి దశ ఎంతో విలువైనదని, జీవితంలో మంచి లక్ష్యాన్ని నిర్దేశించు కొని కష్టపడి చదివితేనే ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని తెలిపారు. మాదకద్రవ్యాలు, చెడు అలవాట్లు విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తాయని పేర్కొన్నారు. తోటి విద్యార్థుల్లో ఎవరైనా మాదకద్రవ్యాలకు అలవాటు పడినట్లు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు, పాఠశాలలో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్ కమిటీకి లేదా పాఠశాల ప్రిన్సిపాల్‌కు తెలియజేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని విద్యార్థులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ములుగు ఎస్సై చంద్రశేఖర్, పాఠశాల ప్రిన్సిపల్ హీరు నాయక్, అధ్యాపకులు, ములుగు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై మాదకద్రవ్యాల నివారణపై అవగాహన పొందారు.

ములుగు వార్త

## లో ఓల్టేజ్ గ్రామాలకు అదనపు డిటిఆర్.

### పిఎం జుగా పథకం పై ఆదివాసీలకు అవగాహన

### గృహ జ్యోతి పథకాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలి..

### ఏడిఈ ఉమారావు



**వెంకటాపురం ప్రభాతవార్త** ఏజెన్సీ గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం వెంకటాపురం విద్యుత్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యలు తెలుసుకునేందుకు వెంకటాపురం ఏడిఈ ఉమారావు గ్రామాల బాట పట్టారు.బర్లగూడెం గ్రామ పంచాయతీలోని పర్సికగూడెం గ్రామంలో లో ఓల్టేజ్ సమస్య ఉండడం తో అదనంగా డిటిఆర్ ఏర్పాటు చేసి సర్పంచ్ ఆదిలక్ష్మి చేత శుక్రవారం ప్రారంభింప జేశారు. నేటికీ అనేక ఆదివాసీ గూడెల్లో విద్యుత్ సౌకర్యం లేక ఇంకా చీకటిలోనే మగ్గుతున్నాయి. దీన్ని దృష్టి లో పెట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా పిఎం జుగా, గృహజ్యోతి వంటి పథకాలను రూపొందించి గ్రామీణ ప్రజలకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఏడిఈ ఉమారావు ఆదివాసీలకు వివరించారు. విద్యుత్ శాఖలో వస్తున్న ప్రత్యేక పథకాల ద్వారా గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ చూపిస్తున్నారు. ప్రతి ఇంటికి విద్యుత్ వెలుగులు అందేలా ప్రజలు అవగాహన కలిగివుండేలా అవగాహన కల్పించారు.గృహ జ్యోతి పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.పియం జుగా పథకంపై ప్రజల్లో అవగాహన కల్పించి,ప్రతి ఇంటికి అన్ని పథకాలు చేరేలా ఉండాలని విద్యుత్ శాఖ సిబ్బందిని ఆదేశించారు.విద్యుత్ పథకాలు ప్రజల్లో మరింత చేరువ చేస్తున్న విధానం పై ప్రజలతో సర్పంచ్ ఆదిలక్ష్మి చర్చించారు. అన్ని గ్రామాల ప్రజలు విద్యుత్ మీటర్ తీసుకొని విద్యుత్ ఉపయోగించుకోవాలని ప్రజలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోర్స నరసింహామూర్తి, పంచాయతీ కార్యదర్శి తాటి మోనిక, ఉపసర్పంచ్ చేల సుజాత వార్డు మెంబర్ పాయం ,రాంబాబు,విద్యుత్ సిబ్బంది పాషా పర్సికగూడెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కుడుముల లక్ష్మీ నారాయణ.

మంగపేట మార్చి6, ప్రభాతవార్త.



మంగపేట మండలంలోని కోమటిపల్లి గ్రామంలో నర్సింహసాగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ యాదవ్ బామ్మర్ది అయినా రాజ్ కుమార్ యాదవ్ రజిత రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరుని ఆశీర్వదించిన బీఆర్ఎస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మాజీ మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం, కోమటిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీను, మంగపేట గ్రామ కమిటీ అధ్యక్షులు నూనె లింగయ్య,, మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, యూత్ నాయకులు, గౌని రమేష్, సత్తార్, యాస నాగేందర్,నాగరాజు, కుడుముల జయంత్ బాబు, సునీల్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు,

# ఎన్‌హెచ్163 నిర్మాణంలో నాణ్యత లోపాలు

## పూర్తికాకముందే ధ్వంసమవుతున్న ఎన్‌హెచ్163.

## గుంతలతో కుదుపుల ప్రయాణం..

## ప్రయాణికుల ఆగ్రహం.





**మల్లంపల్లి, ప్రభాతవార్త,** తెలంగాణను చత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో అనుసంధానించే ప్రధాన జాతీయ రహదారి ఎన్‌హెచ్163 నాలుగు లైన్ల విస్తరణ పనుల్లో నాణ్యత లోపాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆరేపల్లి నుంచి ములుగు వరకు సుమారు 29.5 కిలోమీటర్ల మేర రూ.300 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ హైవే నిర్మాణం పూర్తికాకముందే పలు చోట్ల తారు ఊడిపోవడం, గుంతలు ఏర్పడడం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. హైవే నిర్మాణానికి కాంట్రాక్ట్ పొందిన సంస్థ ప్రమాణాలు పాటించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. తారు చివరి పొర వేసిన కొద్ది రోజులకే పలు చోట్ల రోడ్డు పెచ్చులూడిపోవడం, ఉపరితలం కుంగిపోవడం వంటి సమస్యలు కనిపిస్తున్నాయని వాహనదారులు చెబుతున్నారు. మమ్మద్ గౌస్ పల్లి నుంచి మల్లంపల్లి మీదుగా ములుగు వరకు ఉన్న రహదారిలో తరచూ గుంతలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.మల్లంపల్లి – జాకారం మధ్య తీవ్ర సమస్య.మల్లంపల్లి నుంచి జాకారం వరకు ఉన్న రహదారిలో పదుల సంఖ్యలో గుంతలు ఏర్పడినట్లు స్థానికులు తెలిపారు. పలుమార్లు ప్యాచ్ వర్క్ చేసినప్పటికీ అదే ప్రాంతాల్లో మళ్లీ తారు ఊడిపోవడం, గుంతలు రావడం జరుగుతోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పరిస్థితి కారణంగా హైవేపై ప్రయాణం కష్టసాధ్యంగా మారిందని ప్రయాణికులు చెబుతున్నారు. రాత్రి సమయంలో గుంతలు స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదాల భయం పెరుగుతోందని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నాలుగు లైన్ల హైవేలో సౌకర్యవంతమైన ప్రయాణం ఉండాల్సింది పోయి అడుగడుగునా గుంతలు, కుదుపులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అధికారుల పర్యవేక్షణ అవసరం.

**మల్లంపల్లి సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు.**

భారీ వ్యయంతో నిర్మిస్తున్న ఈ హైవే పనులపై సంబంధిత అధికారులు కఠిన పర్యవేక్షణ చేపట్టాలని, హైవే నిర్మాణం పూర్తయ్యే వరకు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నాణ్యతతో పనులు పూర్తి చేయాలని, అధికారుల నిరంతర పర్యవేక్షణతో హైవే నిర్మాణం నాణ్యతతో పూర్తి చేస్తే వాహనదారులకు ఇబ్బందులు తగ్గుతాయని మల్లంపల్లి సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు తెలిపారు.

# బడి బాట పట్టిన సర్పంచ్

### స్కూల్స్ , అంగన్వాడి ల సర్పంచ్ సందర్శన విద్యార్థుల సమస్యలను పరిష్కరించేలా పనిచేస్తా..

### నూతన అంగన్వాడి భవనాలు వచ్చే విధంగా కృషి చేస్తామని

### హామీ గ్రామ పంచాయతీలోని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తాను సర్పంచ్ మానస ....



**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:** ఉప్పెడు వీరాపురం గ్రామపంచాయతీ పరిధిలోని స్కూల్స్ , అంగన్వాడీలను సందర్శించిన సర్పంచ్ జెజ్జరి మానస. స్కూల్స్ , అంగన్వాడి లోనీ విద్యార్థుల , సమస్యలను వారికి ప్రభుత్వం నుంచి వచ్చే పాలు , గుడ్లు మధ్యాహ్న భోజనం సకాలంలో అందుతున్నాయా లేదా అని స్కూల్స్ అంగన్వాడీలను సందర్శించారు. నాణ్యమైనటు వంటి ఆహారాన్ని పిల్లలకు అందించాలని అంగన్వాడి టీచర్స్ కి , స్కూల్ టీచర్స్ కి తెలియజేశారు . అలాగే నాణ్యమైన విద్యను అందించాలని విద్యార్థులందరికీ చక్కగా చదువుకోవాలని విద్యార్థులను కోరారు. ఈనాటి పిల్లలు రేపటి ఈ దేశ పౌరులని ఈ దేశ భవిష్యత్తు మీ విద్యార్థుల మీద ఆధారపడి ఉందని పిల్లలకు వివరించారు. స్కూల్ కు అవసరమైనటువంటి ఏ కార్యక్రమం అయినా నేను దగ్గరుండి చేపిస్తానని పిల్లలకు మెరుగైన విద్య అందించాలని ప్రవేట్ స్కూల్ ని మించి మన పంచాయతీ స్కూల్స్ లో విద్య అందించాలని టీచర్ల కి విజ్ఞప్తి చేశారు. ప్రవేట్ స్కూల్స్ వైపు విద్యార్థుల తల్లిదండ్రులు చూడకుండా మన బడుల్లో పిల్లలను చేర్చే విధంగా మీ బోధనలు ఉండాలి అని స్కూల్ ల టీచర్స్ ని సర్పంచ్ మానస గారు కోరారు. గర్భిణీ స్త్రీలను , అంగన్వాడికి వెళ్లే చిన్నపిల్లలను కలిసి పాలు ,గుడ్లు ,బాలమృత వంటి పోషక ఆహారాలు తీసుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. కొన్ని పంచాయితీ పరిధిలోని కొన్ని గ్రామాల్లో అంగన్వాడి భవనాలు లేక కొంత పిల్లలకు ఇబ్బంది జరుగుతుందని అంగన్వాడీ టీచర్స్ తెలియజేశారు. వాటి గురించి సంబంధిత అధికారులను కలుస్తామని అంగన్వాడీలకు కూడా నూతన భవనాలు వచ్చే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడి తొందర్లోనే అంగన్వాడీ భవనాలను ఏర్పాటు చేస్తామని సర్పంచ్ మానస హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రశాంత్ సెక్రటరీ రాజు నాయకులు రామకృష్ణ , నర్సింహులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక.

## 99రోజుల్లో పనుల ప్రణాళిక.



**మంగపేట మార్చి6, ప్రభాతవార్త.** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 6 మార్చ్ 2026 నుండి 15 మార్చ్ 2025 వరకు ఏ కార్యక్రమం ఈరోజు మంగపేట మండలం లో ఎంఈఓ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది పరిశుభ్రత మరియు ప్రాంగణ నిర్వహణ పాఠశాలకు అవసరమైన మరమ్మతులు ఫైల్స్ మరియు రికార్డుల నిర్వహణ డిజిటల్ పాలన ఈ ఆఫీసు నిర్వహ ణఆస్తుల నిర్వహణ పరీక్షలకు ఆటంకం కలగకుండా పర్యవేక్షణ మూల్యాంకనం తదితర అంశాలపై ఈరోజు సమావేశం నిర్వహించడం జరిగినది పై కార్యక్రమాలు అన్ని రోజువారీగా నిర్వహించాల్సిందిగా మండల విద్యాశాఖ అధికారిని ఆదేశాలు జారీ చేయడం జరిగినది ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తొండపు శ్రీలక్ష్మి, కొంపల్లి బిక్షం వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొనడం జరిగినది

# యూపీఎస్సీ ఫలితాల్లో మెరిసిన ఉమ్మడి జిల్లా వాసులు

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, మార్చి 6:** ప్రతిష్టాత్మక ఆల్ ఇండియా సివిల్స్ ర్యాంకింగ్లో ఉమ్మడి వరంగల్ జిల్లా వాసులు ప్రభంజనం సృష్టించారు. శుక్రవారం వెలువడిన యూపీఎస్సీ ఫలితాల్లో ఉమ్మడి జిల్లాకు చెందిన ఆరుగురు ర్యాంకులు కవచనం చేసుకున్నారు. తెలంగాణ స్టేట్ నుండి యుపిఎస్సి ఫలితాల్లో 20 మంది మెరుగైన ర్యాంకులు సాధించగా అందులో ఆరుగురు ఉమ్మడి వరంగల్ జిల్లా వాసులు కావడం గమనార్హం. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన అట్ల తరుణ్ తేజ 123, బెథి విక్రమ్ 473, అనిశెట్టి ఆశిష్ 676, ములుగు జిల్లాకు చెందిన దైనంపల్లి ప్రవీణ్ 793, జనగామ కు చెందిన బానోత్ భరత్ కుమార్ 900, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన జితేందర్ నాయక్ 939 ర్యాంకులు కైవసం చేసుకున్నారు. తమ వారు యూపీఎస్సీ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించడం పట్ల ఆయా అభ్యర్థుల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఫలితాల్లో మెరిసిన సింగరేణి కార్మికుని కుమారుడు , సివిల్స్ ర్యాంకింగ్లో 939 ర్యాంకు సాధించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సింగరేణి కార్మికుని కుమారుడు. ఐఐటి ఖరక్ పూర్ లో చదువుకున్న జితేందర్ నాయక్. జితేందర్ నాయక్ తండ్రి సింగరేణి వర్క్ షాప్ లో కార్మికునిగా పనిచేస్తున్నారు.




# కుర్బాన్ అలీ సోదరుడు రఫీక్ హార్ట్ ఎటాక్ తో మృతి చెందడం బాధాకరం.

## లక్ష్మణ్ బాబు,



**మంగపేట మార్చి6, ప్రభాతవార్త.** రఫిక్ అకాల మరణం చెందగా వారి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకుల మరి లక్ష్మణ్ బాబు మంగపేట మండలం కమలాపురం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కుర్బాన్ అలీ సోదరుడు రఫిక్ హార్ట్ ఎటాక్‌తో ఆకస్మికంగా మృతిచెందడం చాలా బాధాకరం అని వారి మృతదేహాన్ని సందర్శించి అయన సానుభూతి వ్యక్తం చేశారు. ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రఫిక్ గారి మృతి వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కోరారు. రఫిక్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. అలాగే వారి కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమలాపురం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పప్పు వెంకట్ రెడ్డి తుమ్మ మల్లారెడ్డి కుర్బాన్ అలీ చిట్టి మల్ల సమ్మయ్య తాడూరి రఘు ఎటురునాగారం ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య అంగాల వీరన్న సిద్ధంశెట్టి లక్ష్మణరావు యలవర్తి శ్రీనివాసరావు ఫిరోజ్ తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు...

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## సర్పంచ్ శ్రీలత

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మార్చి 6:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఏటూర్ నాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకు ల మర్రి శ్రీలత అన్నారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా రాబోయే 99 రోజులపాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలైనా సంక్షేమం, ప్రజా ఆరోగ్యం, తాగునీటి ఎద్దడి, విద్యా, వైద్యం ,పరిసరాల పరిశుభ్రత ,రైతు సంక్షేమం, యువతకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించడం, అంగన్వాడీల నిర్వహణ, తదితర అభివృద్ధి కార్యక్రమాలను అధికారుల సమన్వయంతో ఎటూర్ నాగారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి ,ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య ,బిల్ కలెక్టర్లు సర్వ వెంకయ్య, సుధాకర్ , మరియు కొండాయి చిన్ని, కాళ్ళ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో తండా దాహార్తి తీర్చిన సర్పంచ్ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి

**..రాయపర్తి ప్రభాతవార్త మార్చి 06రాయపర్తి**

.:మండల కేంద్రంలోని గుబ్బడి తండా ప్రజలు వేసవిలో మంచినీటి కోసం ఇబ్బంది పడుతుండేవారు ఎన్నికల హామీ మా తండా వాసుల కోసం మంచినీటి బోరు వేయించాలని సర్పంచ్ ని కోరగా వేసవిని దృష్టిలో పెట్టుకొని మంచినీటి కోసం ఇబ్బంది పడకుండా ఉండాలని సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి ఈ రోజు తండా లో బోరుపడాలని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. బోరు వేయించగా నీరు పడడంతో తండా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లోఉప సర్పంచ్ మచ్చ రమేష్, పంచాయతీ కార్యదర్శి పల్లె వినోద్ , వార్డు మెంబర్లు



గారే కళ్యాణి విష్ణు,బిల్ కలెక్టర్ మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎండి మహమూద్ యూత్ మండల అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, రాయపర్తి యూత్ అధ్యక్షులు పిరని ప్రవీణ్ , తండా యూత్ అధ్యక్షులు గూగులోతు నరేందర్ నాయక్ ,తండా ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.




# నూతన శివాలయ నిర్మాణానికి భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**నడికూడ,మార్చి 06 (ప్రభత వార్త):**



మండలం రామకృష్ణాపురం గ్రామంలో నూతన శివాలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.గ్రామంలో శివాలయ నిర్మాణం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుందని, గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు.

# మేధా హై స్కూల్ లో వ్యాయామ ఉపాధ్యాయునికి ఉత్తమ అవార్డు

**కాజిపేట్ మార్చి06(ప్రభాత వార్త)**

కాజీపేట రహమత్ నగర్ మేధా హై స్కూల్ లో వ్యాయాఉపాధ్యాయునిగా పని చేస్తున్న దువ్వా.రాజశేఖర్,ఫిజికల్ డైరెక్టర్,27 సంవత్సరాలుఅనుభవం,కలిగి పీజీ యోగ, కరాటే బ్లాక్ బెల్ట్ కూడా సాధించాడు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి కృషి చేస్తూ, క్రీడల్లో జాతీయ, రాష్ట్ర స్థాయి విజయాలనుసాధించారు.పాఠశాలలో క్రీడా వాతావరణాన్ని,ప్రోత్సహించడం.మేధా హై స్కూల్ ప్రిన్సిపల్ గుర్తించి వారికి, పాఠశాల వార్షికోత్సవ దినోత్సవ సందర్భంగా ముఖ్య అతిథులుగా వచ్చిన ఇండస్ట్రియల్,జిఎం. బక్కి.నవీన్ కుమార్, హడుప్సా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు,తక్కలపల్లి.బుచ్చి.బాబు, అతిథులు, హడుప్సా హనుమకొండ జిల్లా చీఫ్ అడ్వైజర్, వర్ధమాన్.జనర్ధన్, సెక్రటరీ, కరస్పాండెంట్, బాపూజీ హై స్కూల్,మైదం. సతీష్ కుమార్, ప్రత్యేక ఆహ్వానితులు,చైర్మన్, నాగేశ్వరరావు హైస్కూల్. పేరబోయిన. రాజేంద్ర



కుమార్, చేతుల మీదుగా ఈ అవార్డు బహుకరించారు.ఈ సందర్భంగా మేధా హై స్కూల్ ప్రిన్సిపల్డైరెక్టర్,డాక్టర్,వి.మధుకర్ రెడ్డి, మాట్లాడుతూ గసంవత్సరాలుగా విద్యారంగంలో పీఈటీ పాత్ర పోషిస్తూ, ఎంతోమంది విద్యార్థులను క్రీడారంగంలో ప్రోత్సహిస్తూ, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో రాణింపజేస్తూ, మేధా హై స్కూల్ లో సేవలు అందిస్తున్నందుకు దువ్వా.రాజశేఖర్ ను గుర్తించి ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ పురస్కార అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. అవార్డు గ్రహీత దువ్వా.రాజశేఖర్ మాట్లాడుతూ తనను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన మేధా హై స్కూల్ ప్రిన్సిపల్ డైరెక్టర్,డాక్టర్,వి.మధుకర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# సైడ్ డ్రైనేజ్ కాలువ నిర్మాణం పనులు ప్రారంభం

**ఆత్మకూరు ఉపసర్పంచ్ భాష బోయిన పైడి**

**ఆత్మకూరు ప్రభాతవార్త మార్చి 5**



శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ఆత్మకూరు ఉపసర్పంచ్ భాష బోయిన పైడి ఏరియా వార్డు నంబర్లు పార్శ రవీందర్ ,మాడిశెట్టి ఊర్మిళ స్థానిక వార్డు నెంబర్ లతో కలిసి రెండో వార్డులో సైడ్ డ్రైనేజ్ కాలువ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ బాబు బిక్షపతి ఇంటి వద్ద నుండి మెయిన్ రోడ్డు కిరణ్ ఫోటో స్టూడియో వరకు ఈ డ్రైనేజ్ కాలువ నిర్మాణం జరుగుతుందని అందరూ సహకరించాలని కోరుతున్నాను అన్నారు .కార్యక్రమంలో మాజీ వార్డు నెంబర్ వడ్డేపల్లి నరహరి, బాబు బిక్షపతి ,వడ్డేపల్లి మార్కండేయ, వొల్లాల రాజు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# వేం నరేందర్ రెడ్డిని అభినందించిన డిసిసి అధ్యక్షులు ఇనగాల

**మార్చి 06, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:గురువారం హనుమకొండ డిసిసి అధ్యక్షులు, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్ రామ్ రెడ్డి వేం నరేందర్ రెడ్డి ని కలిసి అభినందనలు తెలిపారు. మార్చి 5, 2026న వేం నరేందర్ రెడ్డి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో రాజ్యసభ అభ్యర్థిగా తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. తెలంగాణ నుంచి ఖాళీగా ఉన్న రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ తరపున వేం నరేందర్ రెడ్డి మరియు అభిషేక్ మను సింఘ్వీ మాత్రమే సరైన పత్రాలతో నామినేషన్ వేసినందున, వీరిద్దరి ఎన్నిక



దాదాపు ఏకగ్రీవం కానుంది.ఈ సందర్భంగా హనుమకొండ డి సి సి అధ్యక్షులు, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి వేం నరేందర్ రెడ్డి ని వారి నివాసంలో కలిసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# మైనర్లు డ్రైవింగ్ చేయొద్దు

**ఏసీపీ టి,సత్యనారాయ**

**కాజిపేట్ మార్చి06(ప్రభాత వార్త)**

వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్,ఐ. పి.యస్ ఆదేశాల మేరకు, రాయల ప్రభాకర్ రావు అడిషనల్ డీసీపీ(ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్) సూచనల మేరకు టి,సత్యనారాయణ ఏసీపీ వరంగల్ ట్రాఫిక్ గారి పర్యవేక్షణ లో ట్రాఫిక్ రోడ్లు నిబంధనలు తెలియని మైనర్లు రోడ్లపై వాహనాలు డ్రైవింగ్ చేయొద్దని కాజిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో,సిఐ,పి.వెంకన్న, మైనర్ డ్రైవ్ చేసే వ్యక్తులను గుర్తించి వారిపై శుక్రవారం 06:03:2026 న చార్జెషీట్స్ వేయగా పట్టుబడిన ఇద్దరు మైనర్ బాలురను జూవేనైల్ మేజిస్ట్రేట్ గారి వద్ద హాజరు పర్చగా అట్టి మైనర్ బాలురను 1 రోజు బాలల పరశీలన గృహనికి పంపించారు. ఇక పై లైసెన్స్ లేకుండ వాహనాలు నడిపిన మైనర్లకు,మేజర్లకు ఇలాగే ఛార్జిషీట్ కేసులు పెట్టబడును తెలియజేశారు.

# ఆర్టీసీలో బ్రెడ్ విన్నర్ స్కీం నందు అపాయింట్ అయిన వారికి రెగ్యులర్ ప్రాతిపదికన ఉద్యోగాలు ఇవ్వాలి.

**టీజేఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంత ముదిరాజ్**

**మార్చి 06, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ఆర్టీసీలో విధులు నిర్వహిస్తూ సర్వీసులో చనిపోయినటువంటి ఉద్యోగుల కుటుంబ సభ్యులకి యాజమాన్యం గతంలో రెగ్యులర్ ప్రాతిపదికన అపా యింట్ చేసేవారు. కానీ ప్రస్తుతం యూనియన్లు ఆర్టీసీలో లేని కారణంగా 3 మూడు సంవత్సరాలు కన్నా లిడేటెడ్ పే ( కాంట్రాక్ట్ పద్ధతి) విధానాన్ని తీసుకు రావడం అంటే వారితో వెట్టి చాకిరి చేయించుకోవడమే అని టీజేఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే హనుమంతు ముదిరాజ్ అన్నారు. ప్రస్తుతం యా జమాన్యం మూడు సం వత్సరాల కం. కాన్ సాలిడ ేటెడ్ పే విధానాన్ని తగ్గిస్తూ రెండు సంవత్సరాలకు చేస్తామని ఆదే శాలు ఇవ్వడం కూడా అన్యాయమే అని అన్నారు. కానీ రెగ్యులర్ అయిన కార్మికులు ఆర్టీసీలో సంవత్సరాలుగా డ్యూటీలు చేస్తూ కొన్ని కారణాల వలన వారి సర్వీసు మధ్యలో చనిపోవడంతో వారి పిల్లలకు



లేదా వారి కుటుంబ సభ్యులకు రెగ్యులర్ ప్రాతిపదికనే ఉద్యోగాలు ఇచ్చే విధానాన్ని అమలు చేయాలని అప్పుడే వారికి న్యాయం జరుగుతుందని హనుమంతు ముదిరాజ్ డిమాండ్ చేశారు.అడ్డ మీద కూలీలకు రోజుకు 1000 నుండి 1500 ఇస్తున్నారని వాళ్లకంటే వేతనాలు చాలా తక్కువ ఉన్నాయని ఇట్టి విధానంతో వెట్టిచాకిరి చేయించుకోవడమే అవుతుందని అందువల్ల యాజమాన్యం స్టాఫ్ చిల్డ్రన్ కు రెగ్యులర్ ప్రాతిపదికన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఆర్టీసీలో డబుల్ డ్యూటీలకు డబుల్ వేతనం ఇవ్వాలని వారికి డబుల్ వేతనం ఇవ్వకుండా దోచుకుంటున్నారని దానితో కూడా ఆర్టీసీ ఉద్యోగులకు తీవ్రంగా నష్టం కలిగిస్తున్నారని ఇటువంటి ఇటువంటి విధానానిన స్వస్తి పలకాలని టీజేఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ అన్నారు.

# నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైన నారాయణ గిరి విద్యార్థులు

**ధర్మసాగర్ మార్చి 6( ప్రభాతవార్త):**

భారత ప్రభుత్వం ప్రతిభావంతమైన పేద విద్యార్థుల చదువుల కోసం ఇచ్చే ముఖ్యమైన స్కాలర్షిప్ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం జడ్పీహెచ్ఎస్ నారాయణగిరి పాఠశాలకు చెందిన 8వ తరగతి చదువుతున్న బి కార్తీక్ ఎం స్నేహిత ఎంపికయ్యారు.



ఎన్.ఎం.ఎం.ఎస్ కు ఎంపికైన విద్యార్థులకు 9,10 వ తరగతులు ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలు మొత్తం 4సంవత్సరాలకు గాను ఏటా 12 వేల రూపాయల చొప్పున మొత్తం 48 వేల రూపాయలు స్కాలర్షిప్ అందుకుంటారు. స్కాలర్షిప్ కు ఎంపికైన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి జడ్పీహెచ్ఎస్ నారాయణగిరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ ధన్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# ఎనుమాములకు పోటెత్తిన మిర్చి

**మార్కెట్ కు సుమారు 40వేల మిర్చి బస్తాలు రాకా**

**దేశీయ మిర్చి కి పెరుగుతున్న డిమాండ్**

**దేశీ మిర్చి40000,**

**వండర్ హాట్ కు 35500 పలికిన ధర**



వరంగల్ సిటి మార్చి6, ప్రభాతవార్త ఎనుమాముల వ్యవసాయ మార్కెట్లో మిర్చి ధరలు సరికొత్త రికార్డులను సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా దేశీ,సింగిల్ పట్టి రకాలకు అంతర్జాతీయ స్థాయిలో విపరీతమైన డిమాండ్ పెరగడంతో, క్వింటా ధర రూ.40,000 మార్కును తాకింది.దేశీ మిర్చి కి అత్యధిక ధర పలకడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్లలోఒకటిగా పేరొందిన ఎనుమాములలో గత రెండు రోజుల్లోనే సుమారు 40,000 బస్తాల మిర్చి తరలిరావడం ఈ సీజన్లోనే రికార్డుగా నమోదైంది. జియో ట్యాగింగ్ కలిగిన మిర్చికి విదేశాల్లో మంచి క్రేజ్ ఉండటం, ఎగుమతిదారులు పోటీపడి కొనుగోలు చేయడమే ధరల పెరుగుదలకు ప్రధాకారణం.గత నెలలో రూ. 16,000 ఉన్న సగటు ధర ప్రస్తుతం రూ.18,500 దాటడం గమనార్హం.జిల్లా నలుమూలల నుంచే కాకుండా పొరుగు జిల్లాల నుంచి కూడా రైతులు పెద్దత్తున మిర్చిని తరలించడంతో మార్కెట్ అంత మిర్చి బస్తాలతో నిండిపోయింది.గత రెండు రోజులుగా సుమారు 40 వేల బస్తాల మిర్చి అమ్మకానికి రావడం ఈ సీజన్లోనే అత్యధికమని అధికారులు పేర్కొంటున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి మిర్చి ధరలు ఆశాజనకంగా ఉండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా నాణ్యమైన మిర్చి రకాలకు వ్యాపారులు రికార్డు స్థాయి ధరలు చెల్లిస్తున్నారు.

| మిర్చి రకం | ధర (రూపాయల్లో) |
|---|---|
| దేశీ | 40000 |
| వండర్ హాట్ | 35500 |
| తేజ | 19200 |
| 341 | 21100 |
| 5531 | 20000 |
| దీపిక. | 30000 |
| ఎల్లో మిర్చి. | 21000 |
| తాలు మిర్చి. | 12000 |

## వర్ధన్నపేట అభివృద్ధికి ప్రగతి ప్రణాళిక

### మున్సిపల్ చైర్పర్సన్ పాలకుర్తి సారంగపాణి

వర్ధన్నపేట/మార్చి 06 ప్రభాత వార్త




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై వర్ధన్నపేట మున్సిపాలిటీలో సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్పర్సన్ పాలకుర్తి సారంగపాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్లు మరియు అధికారులతో కలిసి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. మున్సిపాలిటీలోని 12 వార్డుల్లో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా ఈ 99 రోజుల ప్రణాళికను అమలు చేయనున్నట్లు చైర్మన్ సారంగపాణి తెలిపారు. సైడ్ కాలువల శుభ్రం మరియు రోడ్ల పరిశుభ్రత. దోమల నివారణకు క్రమం తప్పకుండా ఫాగ్గింగ్ నిర్వహణ. పిచ్చిమొక్కలు, ముళ్ల పొదల తొలగింపు. తాగునీటి సరఫరా మెరుగుపరచడం మరియు వీధి దీపాల సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. సమావేశం అనంతరం మున్సిపల్ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్, వైస్ చైర్ పర్సన్ నేతవత్ శిభారాణి,కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, బానోతు జ్యోతి, నునావత్ కమిలి, మాలోతు దేవేందర్, చిలువేరు రమ, తుమ్మల అరుణ, తిరుపెల్లి వాణి తో పాటు మున్సిపల్ సెక్షన్ అధికారులు, వార్డు అధికారులు తదితరులు హాజరయ్యారు.

## ఆర్టీసీ ఆధ్వర్యంలో డయల్ యువర్ డిఎం

మహబూబాబాద్ టౌన్,మార్చి6,ప్రభాతవార్త:

మహబూబాబాద్ ఆర్టీసీ డిపోలో నేడు డయల్ యువర్ డిఎం ప్రొగ్రాం నిర్వహించడం జరుగుతుందని డిపో మేనేజర్ వి.కళ్యాణి శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు సెల్ నెంబర్:8500324880 కు ఫొన్ చేసి సలహాలు, సూచనలు ఇవ్వాలని తెలిపారు.

## నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి

గీసుగొండ ప్రభాతవార్త.



గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వ డివిజన్ గరీబ్ నగర్, ధర్మారం గ్రామాలలో శుక్రవారం నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.ఎమ్మెల్యేమాట్లాడుతూఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష ్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

## టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు లో విద్యార్థులు ఉత్తీర్ణత

వరంగల్ సిటి మార్చి6 ప్రభాతవార్త



ఖిలా వరంగల్ మామునూరు క్యాంప్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 19 మంది విద్యార్థులు టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు ( డ్రాయింగ్ లోయర్టిసిసి)లో ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారావు తెలిపారు.క్యాంపు ప్రభుత్వ పాఠశాలలో 8,9వ తరగతులు చదువుతున్న 19 మంది విద్యార్థులు జనవరి 10,11,12,13 వ తేదీల్లో జరిగిన పరీక్షలు రాసిన వారిలో ప్రతి ఒక్కరు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన వివరించారు. మామునూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ డ్రాయింగ్ మాస్టర్ కలకోట్ల కుమారస్వామి,పాఠశాల డ్రాయింగ్ టీచర్ శాంత కుమారిలు విద్యార్థులకు డ్రాయింగ్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో శుక్రవారం విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. సీనియర్ జర్నలిస్ట్ విజయ్,పాఠశాల ఉపాధ్యాయులు గోవిందరావు,కళ్యాణి, రవీందర్,సంపత్, విజయలక్ష్మి ్మ, మణిమాల, సుజాత,రాజు,అనితాలత, రవీందర్,రవికుమార్, శ్రీనివాసచార్యులు, పెద్దిరాజు,ప్రసూన రాణి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

## వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

వర్ధన్నపేట/మార్చి 06 ప్రభాత వార్త



తెలంగాణ ప్రభుత్వ కమిషనరేట్ ఆఫ్ కాలేజీఏట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వర్ధన్నపేటలో శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. పోషయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. రెడ్డప్ప సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ ప్రణాళికలో భాగంగా విద్యార్థులంతా కలిసి కళాశాల ఆవరణలో పరిసరాలుపరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. చెత్తాచెదారాన్ని తొలగించి, ప్రాంగణాన్ని శుభ్రం చేయడం ద్వారా పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా అధ్యాపకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం డాక్టర్ సిహెచ్. రాజు, డాక్టర్ బి. విష్ణు కుమార్, డాక్టర్ వి. సంపత్ రెడ్డి, డాక్టర్ కే. సంధ్య, డాక్టర్ పి. సుధారాణి, కే. జ్యోత్స్నలతో పాటు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'పై అవగాహన సదస్సు

గీసుగొండ ప్రభాతవార్త.

మండలములో నూతనంగా ఎన్నికైన సర్పంచ్లకు "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" గ్రామ పంచాయతీల నిర్వహణపై ప్రత్యేక అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో శుక్రవారంనిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వెన్నె క్రిష్ణ వేణి మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యమే లక్ష ్యంగా, పారదర్శకమైన పాలన అందించేందుకు సర్పంచ్లందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.గ్రామాల అభివృద్ధికి పోటా పోటీగా పని చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 15వ తేదీ వరకు గ్రామ పంచాయతీ పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్లు నిర్వహించాలని, దీనిని సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షి ంచాలని ఆదేశించారు. సర్పంచులు ఎన్నికైన వ్పటి నుండీ ఇప్పటి వరకు పెండింగ్లో ఉన్న అన్ని ప్రభుత్వ ఫైళ్లను నిబంధనల ప్రకారం వెంటనే పరిష్కరించి కార్యాలయ సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. గ్రామాల్లో చేపట్టిన పారిశుద్ధ్య పనులు,ఇతర ప్రగతి పనుల వివరాలను ప్రతిరోజూ ఉన్నతాధికారులకు నివేదించాలని స్పష్టం చేశారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక లో అందరం భాగస్వాములమై గ్రామాలను అభివృద్ధి పరుచుకుంటామని సర్పంచ్ లు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెన్న క్రిష్ణ వేణి,మండల పంచాయతీ అధికారి పాక శ్రీనివాస్ లు, సంబంధిత శాఖల అధికారులు, సర్పంచ్ లు పంచాయితీ కార్యదర్శులు, డాటా ఎంట్రీ ఆపరేటర్ లు పాల్గొన్నారు.



జనగామ వార్త

# ప్రజా ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ

## - ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుంది

## - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజలకు మెరుగైన వైద్యం అందించి జీవనప్రమాణాలు పెంపొందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం లింగాలఘణపురంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.మల్లిఖార్జునరావు ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్యశిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డిసిపి రాజమహేంద్రనాయక్‌లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ కుటుంబంలోని మహిళలు ఆరోగ్యంతో ఉన్నట్లయితే తమ భర్తతోపాటు కుటుంబం బాగుండి వారి ఆర్థిక పరిస్థితి స్థిరంగా వుంటుందని పేర్కొన్నారు. జనగామ జిల్లాను ధాన్యం దిగుబడిలో నీటి పారుదలరంగంలో విద్య, వైద్యంతోపాటు ఉపాధి అవకాశాల్లో మరింత ముందుకు తీసుకుపోవాలని అన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరువ చేసేందుకు మరింత కృషి చేయాలని, తద్వారా ప్రజల యొక్క జీవనవిధానాల మార్పుకు దోహదపడుతుందని సూచించారు. ఆరోగ్య శిబిరంలో కంటి, దంత, గైనకాలజీ, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్ విభాగాలకు చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు పాల్గొంటున్నారని తెలిపారు. ఇలాంటి శిబిరాలను ప్రజలందరు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని






కోరారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో వందపడకల ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి ఈ సంవత్సరంలో ప్రజలకు వైద్యసేవలు అందిస్తామన్నారు. అలాగే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో మరో మూడుప్రైమరీ హెల్త్‌కేంద్రాల ఉపయోగం ఎంతగానో ఉందన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతీఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. అంతకుముందు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆసుపత్రిలోని ప్రసూతివార్డు, దంతపరీక్షలగది, జనరల్ వార్డు, డ్రగ్స్ మొయిన్ స్టోర్, చిన్న పిల్లల వార్డులపరిసరాలను డిసిపి, జిల్లా కలెక్టర్‌తో కలిసి ఎమ్మెల్యే కడియంశ్రీహరి సందర్శించి పరిశీలించారు. అలాగే పేషెంట్ల రిజిష్టర్ చేయుపద్ధతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపిరామ్, డిపిహెచ్ఎస్, డా.నరేందర్‌శర్మ, వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ శివకుమార్, స్థానిక సర్పంచ్ లావణ్య, మండలంలోని సర్పంచులు, వివిధశాఖల జిల్లా అధికారులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా దిగజారిన కడియం

## - హైదరాబాద్‌లో బీఆర్ఎస్..! ఘన్‌పూర్‌లో కాంగ్రెస్..!!

## -మాజీ ఎమ్మెల్యే డా.టి.రాజయ్య

రఘునాథపల్లి, మార్చి 6 ప్రభాతవార్త :

స్టేషనఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయంపై వచ్చిన ఫోటోలు, వీడియోలు అన్నీ ఏఐ సృష్టి అని చెప్పడం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని తెలంగాణ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య విమర్శించారు. శుక్రవారం రఘునాథపల్లి మండలకేంద్రంలో మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్ నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డా.తాటికొండ రాజయ్య మాట్లాడుతూ కడియం శ్రీహరి, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. ఇటీవల తాను నిర్వహించిన మీడియా, సమావేశంలో నీవు ఏ పార్టీలో ఉన్నావో చెప్పు అని అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కడియం శ్రీహరి ఇతర నాయకులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడిస్తున్నారని ఆరోపించారు. రఘునాథపల్లి మండలానికి గత రెండున్నర సంవత్సరాల్లో ఎన్ని నిధులు కేటాయించారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2025లో శిలాఫలకం వేసి 2026లో రోడ్డును ప్రారంభించినప్పటికీ, గ్రామ సర్పంచ్ పేరు కూడా లేకపోవడం ఆశ్చర్యకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన ఈజీఎస్ నిధుల్లో బీఆర్ఎస్ సర్పంచులు గెలిచిన గ్రామాలకు అన్యాయం చేయడం సరికాదన్నారు. కడియం శ్రీహరికి దమ్ము ధైర్యం ఉంటే నేరుగా తనతో తేల్చుకోవాలని, అమాయక సర్పంచులపై నిరంకుశత్వం ప్రదర్శించడం తగదని రాజయ్య హెచ్చరించారు. ఈసమావేశంలో జడ్పీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు బొల్లం అజయ్. రఘునాథపల్లి గ్రామ ఉపసర్పంచ్ ద్యావర యాకయ్య, మండలయూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, సింగిరెడ్డి తిరుమల్‌రెడ్డి. ముప్పిడి శ్రీనివాస్, వార్డు సభ్యులు శ్రీనివాస్, సురేష్. బండి కుమార్, దుబ్బాక పరశురాములు పాల్గొన్నారు.




# ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

## - డీఐఈఓ కె.జితేందర్‌రెడ్డి

జనగామ టౌన్, మార్చి 6 ప్రభాతవార్త :

జనగామ జిల్లావ్యాప్తంగా ఎనిమిదవరోజు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 16పరీక్షా కేంద్రాలలో ఎనిమిదవరోజు ద్వితీయసంవత్సరం జనరల్ 2830మంది విద్యార్థులకు గాను 38మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 2792 (98.65శాతం) విద్యార్థులు హాజరయ్యారన్నారు. అదేవిధంగా ఒకేషనల్ గ్రూపుకు సంబంధించి మొత్తం 995మంది విద్యార్థుల హాజరుకు గాను 56మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 939 (94.37శాతం)మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. జనరల్, ఒకేషనల్ మొత్తం విద్యార్థులు 3825మంది విద్యార్థులకు గాను 94మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, మొత్తం 3731 (97.54శాతం)మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని డీఐఈవో తెలిపారు. జనగామలోని పలు పరీక్షా కేంద్రాలతోపాటు నర్మెటలోని పరీక్షా కేంద్రాలను డీఐఈఓ కె.జితేందర్ సందర్శించి పరిశీలించగా, డెక్ సభ్యులు కె.సునంద జనగామలోని పరీక్షా కేంద్రాలను, వి.శేఖర్ దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఫ్లయింగ్‌స్క్వాడ్ జిల్లా వ్యాప్తంగా పలు సెంటర్లు సందర్శించారన్నారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని డీఐఈవో తెలిపారు.

# బీరప్ప గుడి నిర్మాణానికి భూమిపూజ

బచ్చన్నపేట, మార్చి 6 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలంకొన్నె గ్రామంలోని కురుమ కులస్తుల ఆధ్వర్యంలో నిర్మించతలపెట్టిన నూతన బీరప్ప గుడి నిర్మాణ పనులకు శుక్రవారం ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, దైవకార్యాలకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, భక్తిశ్రద్ధలతో చేపట్టిన ఈ ఆలయ నిర్మాణం గ్రామానికి శుభప్రదమన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కురుమ కులస్తుల ఆరాధ్య దైవమైన బీరప్ప స్వామి ఆలయ నిర్మాణం చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. ఆలయ నిర్మాణం వేగవంతంగా పూర్తి కావడానికి తనవంతు ఆర్థిక సహకారం అందించడంతో పాటు, ప్రభుత్వ పరంగా కూడా నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడూరి స్వర్ణలత శివకుమార్, కురుమ సంఘం నాయకులు, గ్రామ ప్రముఖులు, బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఘనంగా స్వయంపరిపాలనా దినోత్సవం

తరిగొప్పుల, మార్చి 6 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలపరిధిలోని పోతారం ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠశాల నిర్వహణ బాధ్యతలను చేపట్టడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 7వ, 6వ తరగతి విద్యార్థులు తోటివిద్యార్థులకు పాఠాలు బోధిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా దోమకొండ కీర్తిక ప్రధానోపాధ్యాయురాలిగా, కోట ప్రణయ ఏంఈఓగా, బాధ్యతలు నిర్వర్తించారు. అజయ్, రేవంత్, శివకృష్ణ, హరికృష్ణ, అక్షిత తదితరులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠశాల వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం పెంపొందించేందుకు ఇవి ఎంతో ఉపయోగకరమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల చురుకుదనం, ఆత్మవిశ్వాసం ఈస్వయం పరిపాలన దినోత్సవంలో ప్రతిబింబించిందని గ్రామ సర్పంచ్ సుంకు అంజయ్య, ఉపసర్పంచ్ భవాని, ఆప్ సి చైర్మెన్ రేణుక, తల్లిదండ్రులు హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, సిద్ధారెడ్డి, క్రాంతికుమారి, దివ్యవాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలే ధ్యేయంగా పని చేస్తాం

**-చైర్ పర్సన్ పెండెం లక్ష్మిరామానంద్**



నర్సంపేట, మార్చి 6, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 2వ వార్డులో స్థానిక కౌన్సిలరు కాంపెల్లి వీణ విజేందర్ రెడ్డితో కలిసి శుక్రవారం నర్సంపేట మున్సిపాలిటి చైర్ పర్సన్ పెండెం లక్ష్మిరామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా పర్యటించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలే ధ్యేయంగా పని చేస్తామని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఉదయం వార్డులో పర్యటిస్తున్నప్పుడు తమ దృష్టికి ప్రతి సమస్యను గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో వార్డులను సమగ్ర అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు, అదే విధంగా 2వ వార్డులో స్థానిక కౌన్సిలరు వీణవిజేందర్ రెడ్డితో వార్డులో పర్యటిస్తున్నప్పుడు వార్డులో ముఖ్యంగా వాటర్ సమస్య ఉందని గుర్తించడం జరిగిందని పాడైపోయిన బోర్లు అలాగే బావులు రిపేర్ చేయించి అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టామని త్వరలోనే బావులు బోర్ల ద్వారా నీటిని అందిస్తామని అదే విధంగా అవసరమైన సీసీ రోడ్డు, సైడు కాలువల నిర్మాణ పనులు చేపట్టి, నీటి సమస్య, పారిశుద్ధ పనులపై ప్రత్యేకమైన దృష్టి పెడతామని వార్డును అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బందికి వార్డుల్లో ఎక్కడ సమస్య ఉన్న మీ దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి తమ దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఎస్సై శ్యామ్, 3వ వార్డు కౌన్సిలరు ముత్తినేని వెంకన్న, 4వ వార్డు కౌన్సిలరు బీరం భరత్ రెడ్డి, వాటర్ సప్లై ఇంచార్జ్ కాట శ్రీనివాస్, వార్డు ఆఫీసర్ యుగంధర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల నవీన్, చిదురాల రాంరెడ్డి, దూపటి కుమార్, కేశపాక సాంబయ్య, ఎండీ రజాక్, రహీం, పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ప్రతిభా పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ




నర్సంపేట, మార్చి 6, ప్రభాతవార్త

నర్సంపేటలోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి ప్రతిభా పరీక్ష అయిన ఐఎన్‌టీఎస్‌వో ఫైనల్ లెవల్ ఫలితాలు 2025-26లో అద్భుత ప్రతిభ కనబరిచి పలు బహుమతులు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అమర్ నాథ్ తెలిపారు. ఈ పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు గ్రాండ్ ప్రైజ్, గోల్డ్ మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికేట్లు సాధించారు. ఈ సందర్భంగా 4వ తరగతి విద్యార్థి రాకం కృతిక్ గ్రాండ్ ప్రైజ్ లెనోవో లాప్టాప్ తో పాటు గోల్డ్ మెడల్ సాధించాడు. 6వ తరగతి విద్యార్థిని చిర్లాంచ హన్విక మొదటి బహుమతి లెనోవో ట్యాబు , 3వ తరగతి విద్యార్థిని స్మైలీ జెట్టి మరియు 7వ తరగతి విద్యార్థి బూస సురేష్ రెండవ బహుమతి సాధించారు. అలాగే 8వ తరగతి విద్యార్థులు దొంతి సమిక్ష, కోడి పవన్ కుమార్ మూడవ బహుమతి గెలుచుకున్నారు. ఇక 10వ తరగతి విద్యార్థిని మణి చందన కక్కర్ల , 9వ తరగతి విద్యార్థి చిగురు శ్రీరామ్ నాల్గవ బహుమతి సాధించగా, 4వ తరగతి విద్యార్థి అభిరామ్ భుక్యా, 5వ తరగతి విద్యార్థి గుటోజు దేవాంశ్, 9వ తరగతి విద్యార్థిని పాతి సిరి ఐదవ బహుమతి సాధించారు. ఈ పోటీలలో పాఠశాల విద్యార్థులు మొత్తం 237 బహుమతులు సాధించగా, అందులో 143 గోల్డ్ మెడల్స్, 71 కన్సొలేషన్ ప్రైజులు 12 స్పెషల్ ప్రైజులు ఉన్నాయి.పాఠశాల ఆవరణలో విద్యార్థులకు లెనోవో లాప్టాప్, లెనోవో ట్యాబు భాహుకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్ శ్రీవిద్య, డిజిఎం చేతన్, ఏజిఎం పద్మాకర్, కో ఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి, డీన్ చిరంజీవి, సి బ్యాచ్ ఇంచార్జ్ చంద్రకాంత్, ప్రైమరీ ఇంచార్జ్ స్రవంతి, ఇంచార్జ్ షరీఫ్, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమం



నల్లబెల్లి, మార్చి 6, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో పాటు వివిధ శాఖల అధికారులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని మండల పంచాయతీ అధికారి పి రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ అధికారి రవి మాట్లాడుతూ 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమానికి సంబంధించి నల్లబెల్లి మండలంలోని సర్పంచులు పంచాయతీ కార్యదర్శులకు అన్ని శాఖల అధికారులతో ప్రభుత్వ ఆదేశానుసారము జిల్లా కలెక్టర్ సూచన మేరకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మండలంలోని సమస్త గ్రామపంచాయతీలలో నిన్నటి నుండి ఈనెల 15 వరకు ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించడం లో కార్యాచరణ సూచనలు ఆదేశాలను జారీ చేయడం జరిగింది అన్నారు. పరిసరాల పరిశుభ్రత పారిశుద్ధం సంస్థగత నిర్మాణ రికార్డుల నిర్వహణ పరిపాలన సామర్థ్యాన్ని మెరుగుపరచడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణములను శుభ్రం చేయడం గ్రామపంచాయతీ మండల జిల్లా పరిషత్ కార్యాలయంలో ఉన్న పాత సామాగ్రి తొలగించడం పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు మార్కెట్లు హాస్టల్లో బస్టాండ్లు తోపాటు ప్రభుత్వ సంస్థల కార్యాలయాలలో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు ఇంటి వద్ద తడి పొడి చెత్తను వేరు చేయడంపై 100 ప్రచారం తోపాటు సేకరణ కంపోస్ట్ షెడ్ల నిర్మాణ పనులు పేరుకుపోయిన ఘనవిర్థాలను తొలగించడం. ప్రకృతి వనాల నిర్వహణ రోడ్ల శుభ్రత తో పాటు డ్రైనేజీలలో పూడికతీత పనులు అన్ని వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ సున్నం చల్లడం మురికి నీరు నిల్వ ఉండకుండా డ్రైన్ అండ్ సోక్పిట్స్ నిర్వహణ. ఓవర్ హెడ్ ట్యాంకుల శుభ్రత క్లోరినేషన్ వాడకంలో లేని ప్రమాదకరంగా ఉన్న పాతబావులు బోరు బావులను పూడ్చి వేయడం కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఎక్కువ చెప్తాను ఉత్పత్తి చేసే వ్యాపారాలు ఫంక్షన్ హాల్ యజమాలతో సమావేశం గ్రామపంచాయతీ ఆస్తుల నిర్వహణ తోపాటు కార్యాలయాల తనిఖీ. ఫ్రైడే తోపాటు ఫ్రైడే పాటించడం, చెరువులు కుంటల శుభ్రత దోమల నివారణకు అన్ని గ్రామాల్లో ఫాగింగ్ చేయడం. నర్సరీ పనుల పర్యవేక్షణ వీధి కుక్కల సర్వే వాటికి టీకాలు వేయడం సంతానోత్పత్తి నియంత్రణ కార్యక్రమాలు చేపట్టడం. పారిశుద్ధ కార్మికులకు సన్మానం పి పి ఈ కిట్ల పంపిణీ. వారికి ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహణ లాంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సర్పంచ్లకు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా మహిళా సమాఖ్య ఏపీఎం సుధాకర్. వివిధ గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

# వైస్ చైర్మన్‌ను సన్మానించిన ఆర్‌పిఐ

నర్సంపేట, మార్చి 6, ప్రభాతవార్త




నర్సంపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన గంధం నరేందర్‌ని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా( ఆర్.పి.ఐ) బొజ్జతారకం పార్టీ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జన్ను సాంబయ్య మాట్లాడుతూ నర్సంపేట పట్టణాన్ని అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చేస్తూ నర్సంపేట పట్టణంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ద్వారా నూతనంగా ఎన్నికైన నర్సంపేట మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా( ఆర్.పి.ఐ) బొజ్జతారకం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల రవి, ముదిరాజ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీరాముల పైడి, జిల్లా ప్రధాన కార్యదర్శి గునిగంటి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు మంచాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా తయారీ సామాగ్రి పట్టివేత

నర్సంపేట, మార్చి 6, ప్రభాతవార్త



నాటుసారా తయారీ సామాగ్రిని పట్టుకొని నింధితుడిపై కేసు నమోదు చేసినట్లు ప్రొహిబీషన్ అండ్ ఎక్సైజ్ అధికారి అరుణ్‌కుమార్ అన్నారు. నాటుసారా ముడి పదార్థాల రవాణా చేస్తున్నారని ఖచ్చితమైన సమాచారంతో నర్సంపేట మండలం ముత్తోజి పేట వద్ద వాహన తనిఖీలు నిర్వహించగా నల్లబెల్లి మండలం బుచ్చిరెడ్డిపల్లెకు చెందిన బానోతు రాజన్న అనే వ్యక్తి బెల్లం, పట్టికను కారులో రవాణా చేస్తూ అధికారులకు పట్టుబడ్డారు. అతని వద్ద నుండి 300 కేజీల పట్టిక, 100 కేజీల బెల్లం, ఐదు లీటర్ల నాటుసార, టాటా విస్టా కారు, ఒక మొబైల్ ఫోన్ సీజ్ చేశారు. ఈ తనిఖీలలో నర్సంపేట ఎక్సైజ్ నరేష్ రెడ్డి ఎస్సై శార్వాణి, సిబ్బంది పాల్గొన్నారు.

# మాంటిస్సోరి హైస్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవం

నర్సంపేట, మార్చి 6, ప్రభాతవార్త



పట్టణం లోని మాంటిస్సోరి హైస్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి నట్లు కరస్పాండెంట్ ఎర్ర జగన్మోహనరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేశాదారణలో పాఠాలు బోధిస్తూ పలువురికి ఆకర్షనీయంగా నిలిచారు. కరస్పాండెంట్‌గా బి.చరణ్, డైరెక్టర్‌గా కే.నయనిక, ప్రిన్సిపాల్‌గా వి.సహారిక, డీఈవోగా బి.అశ్విత్, ఎంఈవోగా జ్యోతి వ్యవహరించారు. ఇట్టి విద్యార్థులను కరస్పాండెంట్, డైఎక్టర్ వెంటరమణారెడ్డి, ఉర్మిళాదేవి అభినందించారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమాజాన్ని తీర్చిదిద్దడంలో మహిళ పాత్ర అమోఘం

**చట్ట సభలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి**

**భారత జాతీయ మహిళా సమఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి**



భూపాలపల్లి, మార్చి 06, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో సమాజాన్ని తీర్చిదిద్దడంలో మహిళల పాత్ర అమోఘం అని భారత జాతీయ మహిళా సమఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి అన్నారు. అన్నారు. శుక్రవారం భూపాలపల్లి మహిళా సమఖ్య కార్యదర్శి కొరిమి సుగుణ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ మాతృస్వామ్య వ్యవస్థ నిర్మాణ మే ప్రజాస్వామ్య వ్యవస్థ కు పునాది లాంటిదని అన్నారు. నాటి మాతృ స్వామ్య వ్యవస్థ నిర్మాణం కొరకు రోజా లగ్జం బర్గ్ క్లారా జెట్కిన్ త్యాగాల స్ఫూర్తితో అడవి బిడ్డల హక్కుల కోసం ప్రాణాలర్పించిన గిరిజన వీరవనితలు సమ్మక్కల సారక్కల అమరత్వం సాక్షి గా మహిళా పోరాటాలను ఉధృతం చేస్తూ ముందుకు నడిపిస్తామని తెలిపారు. జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలకు చట్టసభలలో స్థానిక సంస్థలలో విద్యా ఉద్యోగాలలో ఉపాధి రంగాలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. వర్గాధిపత్యాన్ని పితృస్వామ్యాన్ని చేదించి సమాన అవకాశాలు కల్పించే నూతన సమ సమాజాన్ని నిర్మాణం చేసుకుంటేనే స్త్రీ జాతికి విముక్తి కలుగుతుందని అందుకు ప్రజాస్వామిక పోరాటాలలో మహిళలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మహిళలను ఓటు బ్యాంకుగా చూసి సంక్షేమ పథకాలను ఎరగా వేసి మద్యాన్ని డబ్బుల్ని పంపిణీ చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్న బూర్జువా పాలక పక్షాన్ని ఓడించాలని పిలుపు నిచ్చారు. మద్యాన్ని నిషేధించి మత్తు పదార్థాలను నిరోధించి పసిపిల్లలపై బాలికలపై మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను హత్యలను నిరోధించలేని పాలకవర్గాలు గద్దె దిగాలన్నారు. ఇంటి పని వంట పని, పంటపని, కండక్టర్ నుండి కలెక్టర్ వరకు కర్తవ్యాన్ని నెరవేరుస్తున్న మహిళ రాజకీయ రంగాలలో రాణించగలరని, అందుకు పార్లమెంటు శాసనసభలలో రాజకీయ పార్టీలలో జనాభా ఆధారంగా రిజర్వేషన్లు కల్పించాలని నేదునూరి జ్యోతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు సుజాత, అధ్యక్షురాలు గోలి లావణ్య, సహాయ కార్యదర్శి సంధ్య, పొనగంటి లావణ్య, నాగమణి, తిరుపతమ్మ, సంధ్య, రాజేశ్వరి, సమత, శారదా, శేఖరమ్మా, శాంతి, అంజలి, శోభ, సమ్మక్క, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా హెల్త్ మిషన్

**ఎమ్మెల్యే జీఎస్సార్..**

భూపాలపల్లి, మార్చి 06, ప్రభాతవార్త



ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా హెల్త్ మిషన్ 100 ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమం చేపట్టిందని గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో జంగేడు కేజీబీవి హాస్టల్లో జరిగిన హెల్త్ మిషన్ 100 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్చి 2 నుండి జూన్ 9 వరకు కొనసాగే ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులకు నాణ్యమైన వైద్య సేవలను నేరుగా చేరవేయడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని, ఈ మిషన్ మొత్తం నాలుగు దశల్లో అమలవుతుందని, ముఖ్యంగా ఈ 100 రోజుల్లో దాదాపు 42 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు టి డయాగ్నొస్టిక్ ద్వారా సుమారు 30 రకాల వైద్య పరీక్షలను పూర్తిగా నిర్వహించనున్నారనీ తెలిపారు. ..

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల విజయవంతానికి పటిష్ఠ కార్యాచరణ**

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సి.ఆర్ నగర్, బాంబుల గడ్డ కమ్యూనిటీ హాల్లో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీఎస్సార్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈరోజు నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ళ వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకుల సేవలందించడం లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్స్, జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయ లక్ష్మీ, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ , టౌన్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఉప సర్పంచుల ఫోరం జిల్లా కార్యదర్శిగా వెంకటేష్ గౌడ్ నియామకం

చిట్యాల, మార్చి 6 ప్రభాతవార్త :



ఉప సర్పంచుల ఫోరం జిల్లా కమిటీని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొట్ల కార్తీక్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా గడ్డం ప్రవీణ్ గౌడ్ ను , జిల్లా కార్యదర్శిగా చిట్యాల ఉపసర్పంచ్, బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ను నియమించినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలిపారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో నియామక పత్రాన్ని వెంకటేష్ గౌడ్ కు అందజేశారు. వెంకటేష్ గౌడ్ విద్యార్థి దశ నుండి విద్యార్థుల సమస్యలపై అనేక ఉద్యమాలు చేసి అనేక కార్యక్రమాల్లో సఫలీకృతం అయ్యారు. అనంతరం బిజెపి పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారు. వెంకటేష్ గౌడ్ సేవలను గుర్తించిన జిల్లా, రాష్ట్ర పార్టీ నాయకులు బిజెపి మండల అధ్యక్షుడిగా నియమించారు. పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూనే ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చారు. వార్డు సభ్యుడిగా పోటీ చేసి గెలుపొందిన అనంతరం ఉపసర్పంచిగా నియమితులయ్యారు. ప్రజాసేవ చేస్తూ, వార్డు సభ్యుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తనకు జిల్లా కమిటీలో ప్రాతినిధ్యం కల్పించిన రాష్ట్ర కార్యవర్గానికి, జిల్లా కార్యవర్గానికి వెంకటేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## రేషన్ దుకాణాల్లో క్యూలకు చెక్

**ముందస్తు సరఫరాపై ప్రధాని మోడీకి కృతజ్ఞతలు**

**బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ సురేష్**

మొగుళ్లపల్లి, మార్చి 06, ప్రభాత వార్త:



వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని రేషన్ షాపుల వద్ద ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండడం కోసం ముందస్తుగా మూడు నెలల రేషను ఒకేసారి అందించాలనే నిర్ణయం తీసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి తెలంగాణ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని, మొగుళ్లపల్లి, మండల బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం అయన మాట్లడుతూ వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో రేషన్ దుకాణాల వద్ద వందల సంఖ్యలో ప్రజలు క్యూలైన్లలో నిలబడాల్సి వస్తోందని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ పరిస్థితులను గమనించినప్రధాని మోడీ ముందస్తుగా మూడు నెలల రేషన్ సరఫరా చేసే నిర్ణయం తీసుకోవడం పేద ప్రజలకు వరమని అయన తెలిపారు.




## నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

భూపాలపల్లి, మార్చి 06, ప్రభాతవార్త



భూపాలపల్లి నియోజకవర్గంలోని చెల్పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం ఘనంగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, డీసీసీ అధ్యక్షులు బట్టు కర్ణకర్ , చెల్పూర్ గ్రామ సర్పంచ్ మరియు స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాహిత పథకాల వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథ్నక ద్వారా గృహం లేని పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం సహాయం అందిస్తుందని, ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి ఉన్నత పాఠశాల ను సందర్శించిన భూపాలపల్లి ఎస్సై

భూపాలపల్లి, మార్చి 06, ప్రభాతవార్త



సింగరేణి ఉన్నత పాఠశాల జయశంకర్ భూపాలపల్లి ఏరియా ఎస్ఐ కుమారి గీత ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం డ్రగ్స్, చైల్డ్ అబ్యూజింగ్, 1098, 100, నంబర్లపై అవగాహన కల్పించారు స్టడీస్ కంప్లీట్ చేసి ఒక ఉన్నత స్థానాన్ని పొందడానికి ఎస్సైగా ఎంపిక కావడానికి ఎలా ప్రిపేర్ అయ్యారనే విషయము ను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు రాబోయే ఎగ్జామ్స్ లో మంచి మార్కులు సాధించాలని సెల్ఫోన్ వాడకాన్ని తగ్గించాలని లైబ్రరీ మరియు మంచి టీచర్ల యొక్క సలహాలను సూచనలను తీసుకోవాలని విద్యార్థులు సూచించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ ఝాన్సీ రాణి ,సీనియర్ ఉపాధ్యాయులు డి. నాంచారయ్య , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి

చిట్యాల, మార్చి 6 ప్రభాత వార్త :



మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి సతీమణి కసిరెడ్డి రమ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ మేరకు ఈ మేరకు శుక్రవారం టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. రమ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సర్పంచ్ మర్లపల్లి రవీందర్, మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డి, మృతురాలి భర్త శ్రీనివాస్ రెడ్డి, అసిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ రాజమోళి, మృతురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో ఎండుతున్న పంటలు

బయ్యారం, మార్చి6, ప్రభాతవార్త:



మండలంలో 2025ఖరీఫ్ పంట ముగియడంతో బయ్యారం పెద్దచెరువులో నీరు సమృద్ధిగా నిల్వ ఉన్నా రబీ పంట సాగుకు సుమారు 1500ఎకరాలకు నీరు అందించే విధంగా ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల సమావేశం ఏర్పాటు చేసుకొని చౌటుగడ్డ ఈసం లక్ష్మయ్య బుర్ర వరకు సాగునీరు అందించే విధంగా ఇరిగేషన్ అధికారులు ప్రణాళికలు చేపట్టి నీటిని విడుదల చేశారు. ఇర్సులాపురం రైతులకు గత కొన్ని రోజులుగా నీరు రావడంలేదని ఇరిగేషన్ అధికారులు నీటిని విడుదల చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని దీంతో వరిపంట ఎండిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం బయ్యారం చెరువు పెద్దచెరువు కట్టమీద గిరిజన రైతులు వరిపంటకు సక్రమంగా నీరు అందించాలని ఆందోళన చెపట్టారు. వెయ్యి ఎకరాల సాగు కలువకు తక్కువ నీరు ఇస్తూ 500ఎకరాల సాగు కాలువకు ఎక్కువ నీరు ఇవ్వడంతో మా పంటలు ఎండిపోతున్నాయని ఇర్సులాపురం రైతులు ఆరోపిస్తున్నారు. విడుతల వారిగా నీటిని విడుదల చేసి మా పంటలను కాపాడాలని వేడుకుంటున్నారు. రైతులు కత్తి అశోక్, రాములు, గణేష్, వినోద్, ప్రసాద్, రమేష్, శ్రీకాంత్, వెంకన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు జర జాగ్రత్త..

**-మహిళలను లక్ష్యంగా చేసుకొని చైన్‌స్నాచింగ్..!**

బయ్యారం, మార్చి6, ప్రభాతవార్త:



పెరిగిన బంగారం ధరలతో చైన్‌స్నాచర్లు రెచ్చిపోతున్నారు. తులం పసిడి ధర ఇప్పటికే రూ.1.61లక్షలు దాటింది. దీంతో దొంగలు దీనిపై మరింత దృష్టి సారించారు. బంగారం కొట్టేస్తే చాలు లైఫ్‌ను హాయిగా ఎంజాయ్ చేయెచ్చని భావిస్తున్నారు. దీంతో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని అంతరాష్ట్ర ముఠాలు, స్థానికంగా ఉండే కేటుగాళ్లు మహిళలను లక్ష్యంగా చేసుకొని స్నాచింగ్ చేస్తున్నారు. అతివేగంగా బైక్‌లను నడుపుతూ కళ్లు మూసి తెరిచేలోపు మహిళల మెడలో నుండి గోల్డ్‌చైన్‌లను కొట్టేస్తున్నారు. రోడ్లపై నడుచుకుంటూ వెళ్లే మహిళలే కాకుండా ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న మహిళలను కూడా టార్గెట్ చేస్తున్నారు. ఒకవేళ మహిళలు ఎదురుతిరిగితే వారిని చంపేందుకు కూడా వెనుకాడడం లేదు. దొంగలు ఒంటరి వృద్ధ మహిళలను హత్యచేసి పసిడి చోరీ చేసునతన్న ఘటనలు పెరుగుతున్నాయి. ఒంటరి మహిళలే లక్ష్యంగా రెక్కీ నిర్వహించి పట్టపగలే దోపిడి చేస్తున్నారు. నంబర్ ప్లేట్‌లేని బైక్‌లతో చైన్ స్నాచింగ్‌లు చేస్తున్నారు. గ్రామీణ మహిళలు బంగారం మెడలో ఉన్నప్పుడు జర జాగ్రత్తగా ఉండాలని పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు.

## సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

గార్ల, మార్చి6, ప్రభాతవార్త:




మండలంలోని పెద్దకృష్ణా పురం, చిన్న కృష్ణాపురం గ్రామ పంచాయతీల్లో జంగాల రాజేశ్వరరావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ద్వారా సాయిరాం ఆసుపత్రి వారి సహకారంతో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో రక్తపరీక్షలు, షుగర్‌టెస్ట్, బిపి థైరాయిడ్, కొలెస్ట్రాల్ తదితర పరీక్షలు నిర్వహించి వారికి వారంరోజులకు సరిపోయే మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జి.రామ్‌సింగ్, డాక్టర్లు ప్రియాంక పెద్దిరెడ్డి, శ్రావణి, రేణుక, సాయిరాం ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డిని కలసిన మూల మధుకర్‌రెడ్డి

బయ్యారం, మార్చి6, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడంతో హైద్రాబాద్‌లోని వారి నివాసంలో మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్, మాజీ ఎంపి గడ్డం రంజిత్‌రెడ్డి, బయ్యారం సొసైటి మాజీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## విబి రామ్‌జి పనులను పర్యవేక్షించిన ఎంపిడిఓ దీపిక

బయ్యారం, మార్చి6, ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని నారాయణపురం గ్రామపంచాయతీలో విబిరామ్‌జి పనులను మండల ఎంపిడిఓ దీపిక శుక్రవారం పరిశీలించారు. మొక్కల నర్సరీ, ప్లాంటేషన్ పనులను పరిశీలించి విబిరామ్‌జి ఏపిఓ నరేష్‌కు పలు సూచనలు చేశారు. పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ గ్రామస్థులకు పనుల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ తోటలో దుండగుల విధ్వంసం

**-250ఆయిల్‌ఫామ్ చెట్లను జెసిబితో నెలమట్టం**

**-15లక్షలు నష్టం వాటిల్లిందని రైతు శంకరయ్య ఆవేదన**

చిన్నగూడూరు, మార్చి6, ప్రభాతవార్త:

చిన్నగూడూరు మండలంలో ఆయిల్‌ఫామ్ తోటను కొంతమంది దుండగులు ధ్వంసం చేసిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. బాధిత రైతు నీలం శంకరయ్య తెలిపిన వివరాల ప్రకారం తన పామాయిల్ తోటపై ఆర్ధరాత్రి దుండగులు విధ్వంసం చేసి జెసిబిలతో 250ఆయిల్‌ఫామ్ చెట్లను ధ్వంసం చేసి నెల్లమట్టం చేశారని, సీసీ కెమెరాలను ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి వేళలో తన వ్యవసాయ క్షేత్రంలోకి వచ్చి గేటును ధ్వంసం చేసి అక్కడ ఉన్న సీసీ కెమెరాలను పగులగొట్టి జెసిబిలతో చెట్లను నెలమట్టం చేశారని వాపోయారు. తాను సాగుచేస్తున్న భూమిని 1991లో బండివీరయ్య వద్ద కొనుగోలు చేశామని, గత 30,40ఏళ్లుగా ఇదే భూమిలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ ప్రొత్సాహంతో ఆయిల్‌ఫామ్ సాగు ప్రారంభించగా ఇప్పుడు దుండగులు ధ్వంసం చేయడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించి తనకు న్యాయం చేయాలని బాధితుడు నీలం శంకరయ్య పోలీసులను ఆశ్రయించాడు.



# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## గ్రామీణ పరివర్తనపై మోడీ ప్రసంగం

**-జిల్లా రైతువేదికలో పాల్గొన్న వ్యవసాయ అధికారులు**

మహబూబాబాద్ అగ్రికల్చర్, మార్చి6, ప్రభాతవార్త:



గ్రామీణ పరివర్తనపై పోస్ట్ బడ్జెట్ వెబ్నార్‌ను ఉద్దేశించి శుక్రవారం దేశ ప్రధాని మోడీ ప్రసంగం చారు. 2026-27బడ్జెట్ ప్రతిపాదనను అధిక విలువ పంటలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, గ్రామీణ ఉపాధి కల్పనపై దృష్టి సారించడం జరిగిందని, అధిక విలువ పంటలైన జీడిపప్పు, కొబ్బరి, గంధం అగరు బాదం అక్రోటు వంటి పంటల పెంపకాన్ని ప్రోత్సహించడంపై దృష్టి పెట్టారు. వ్యవసాయ రంగంలో కృత్రిమ మేధస్సు ఆధారిత భారత్ విస్తార్‌ను తీసుకురావడం ద్వారా డిజిటల్ సేవలను అందించాలన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, గ్రామీణ ప్రాంతాలను ఆర్థిక వృద్ధి కేంద్రాలుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమాన్ని మహబూబాబాద్ పట్టణంలోని రైతు వేదిక కార్యాలయంలో డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి తిరుపతి రెడ్డి, వ్యవసాయ, అధికారులు, ఏఈవోలు, రైతులు వీక్షించారు.

## హత్యకేసులో నిందితునికి జీవితఖైదు

మహబూబాబాద్ క్రైమ్, మార్చి6, ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా కురవి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యకేసులో నిందితునికి మహబూబాబాద్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శుక్రవారం జీవితఖైదు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. కురవి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తతండా నారాయణపురం గ్రామానికి చెందిన పిర్యాదుదారుడు మాలోతు సేవ్య ఇచ్చిన పిర్యాదు మేరకు నిందితుడు బానోత్ భద్రుపై కురవి పోలీసులు కేసు నమోదు చేసి చార్జ్‌షీట్ వేసి కోర్టులో సమర్పించగా విచారణ అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫి నిందితునిపై అభియోగాలు రుజువైయ్యాయని నిర్ధారించి జీవితఖైదుతోపాటు రూ.25వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో శ్రమించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ అభినందించారు. నేరాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రభుత్వ హామీలు ఏమయ్యాయ్..?

**-చేతకాని హామీలు ఎందుకిచ్చారు**

**-ప్రభుత్వంపై విరుచుకపడ్డ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్**

మహబూబాబాద్ టౌన్/కురవి, మార్చి6, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను రైతుల ఖాతాల్లో ఇప్పటి వరకు వేయక పోవడంతో రైతులను ఇంకా ఎన్ని రోజులు మాయమాటలతో మోసం చేస్తారని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ ప్రభుత్వంపై విరుచకపడ్డారు. శుక్రవారం కురవి మండలం అయ్యగారిపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో రెడ్యానాయక్ మాట్లాడుతూ రెండు లక్షల రుణమాఫి పూర్తిగా ఎప్పుడు చేస్తారని, చేతకాని హామీలు ఎందుకు ఇచ్చారని, పెన్షన్ డబ్బులు ఎప్పుడు పెంచుతారని మండిపడ్డారు. ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని అధికారంలోకి రాగానే కేసీఆర్‌ను వారి కుటుంబాన్ని తిడుతూ సమయం వృధా చేయడమే తప్పా రెండున్నర సంవత్సరాల్లో చేసింది శూన్యం అన్నారు. వచ్చే బడ్జెట్‌లోనైనా ఇచ్చిన హామీలకు అనుగుణంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లికుదుర్లలో పాఠశాలలు ఆకస్మిక తనిఖీ చేసిన సర్పంచ్

*ధర్మసాగర్/ వేలేరు మర్చి 6 (ప్రభాతవార్త ):*

వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామంలో అంగన్వాడి కేంద్రం, ప్రైమరీ స్కూల్ జిల్లా పరిషత్ పాఠశాలలను గ్రామ సర్పంచ్ జక్కుల మోనిక



సంపత్ యాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని రిజిస్టర్ పుస్తకాలను పరిశీలించి, నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడి విద్యార్థులకు మోలిక వసతులు, ఎదురవుతున్న సమస్యలపై చర్చించారు.మధ్యాహ్న భోజన పథకం అమలు పరిస్థితిని తెలుసుకునేందుకు సర్పంచ్ మోనిక సంపత్ యాదవ్ స్వయంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజన నాణ్యత, వంట విధానం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలల్లో విద్యార్థులకు మంచి వాతావరణంలో విద్య అందేలా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలు సర్పంచ్ చేపట్టిన ఈ చర్యను అభినందించారు.

## తలంబ్రాల పోస్టల్ ను ఆవిష్కరించిన ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

*మార్చి 06, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

శుక్రవారం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో భద్రాద్రి సీతారాముల వారి తలంబ్రాల పోస్టర్లను రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా నగర ప్రజలకు ఆర్టీసీ ద్వారా రవాణా మరియు లాజిస్టిక్స్ సేవలందిస్తూ మంచి మన్న నలను పొందుతున్నారని, ఇందులో భాగంగా టిజిఎస్ ఆర్టిసి లజిస్టిక్స్ గత సంవత్సరం కూడా శ్రీ రాముల వారి కోటి గోటి ముత్యాల తలంబ్రాలను అందించి మంచి ఆదరాభిమానాలు అందుకుందన్నారు. అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం కూడా శ్రీ రాములవారి సేవలను అందించాలని ఉత్సవ తలంబ్రాలను ప్రతి ఇంటికి డోర్ డెలివరీ చేయాలని నిర్ణయం జరిగింది అన్నారు. బుక్ చేసుకున్న తలంబ్రాలను ఇంటి వద్దకే వచ్చి డోర్ డెలివరీ చేయబడుతుందన్నారు. ఇటువంటి అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని మరియు ఆన్లైన్లో బుకింగ్ సదుపాయాన్ని టిజిఎస్ ఆర్టీసీ కల్పించిందని వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్) కేశవరాజు భానుకిరణ్, వరంగల్ 2 డిపో మేనేజర్ ఎం. రవిచందర్, ఆర్ఎం ఆఫీస్ ఎం ఎఫ్ గోపాల్ రెడ్డి, లెజిస్టిక్ సభ్యులు ఎస్. రామయ్య, బి. సతీష్ కుమార్, పి. చైతన్యకుమార్, ఎం. నవత తదితరులు పాల్గొన్నారు. భద్రాద్రి రాములవారి తలంబ్రాలను బుకింగ్ చేసుకునే వారు ఎగ్జిక్యూటివ్ ల ద్వారా, మరియు మొబైల్ ఫోన్లో గాని, కంప్యూటర్ లో గాని, గూగుల్ బ్రౌసర్ లో అడ్రస్ బార్ లో [illegible] అని టైప్ చేసి సెర్చ్ కొట్టగానే లెజస్టిక్స్ వారి హోమ్ పేజీలో ని తలంబ్రాలు బుకింగ్ ఆర్డర్ పై క్లిక్ చేసి మీ యొక్క డీటెయిల్స్ ఎంటర్ చేసి బుక్ చేసుకోవాలని, బుక్ చేసుకున్న భక్తులు కేవలం 151 రూపాయలకే మీ ఇంటి వద్దకు తలంబ్రాలు అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే శ్రీరాములవారి కోటి గోటి ముత్యాల తలంబ్రాలను బుక్ చేసుకొనుటకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించ వచ్చని అన్నారు. వరంగల్ 1 డిపో ఎస్. రామయ్య, లొకేషన్ పరకాల హనుమకొండ ములుగు ఏరియా సెల్ నెంబర్ 9154298759, హనుమకొండ డిపో బి. సతీష్ కుమార్, వరంగల్, నర్సంపేట, భూపాలపల్లి ఏరియా సెల్ నెంబర్ 9154298761, తొర్రూరు డిపో పి. చైతన్య కుమార్, తొర్రూర్ మహబూబాబాద్, జనగాం ఏరియా, సెల్ నెంబర్ 9154298766, వరంగల్ రీజియన్ ఎం. నవత రీజినల్ కంప్యూటర్ ఆపరేటర్, సెల్ నెంబర్ 9154298758 నెంబర్లకు కాల్ చేసి భద్రాద్రి రాముల వారి తలంబ్రాలను బుక్ చేసుకోవాల్సిందిగా రీజినల్ మేనేజర్ డి. విజయభాను తెలియజేశారు.



## ప్రతి ముదిరాజ్ మత్స్యకారుడు మెపాలో సభ్యుడే

**- వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్**

*దుగ్గొండి, మార్చి 6, ప్రభాతవార్త*

ప్రతి ముదిరాజు మత్స్యకారుడు సభ్యుడే అని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మంపేట గ్రామంలో దండు అఖిల్ ముదిరాజ్,మేక నవీన్ ముదిరాజ్ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి



దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మెపా లో ప్రతి ముదిరాజు మత్స్యకారుడు సభ్యుడు అని, ఏ రాజకీయ పార్టీకి మెపా తొత్తు కాదని, ఈ సందర్భంగా త్వరలో దుగ్గొండి మండలం మెపా కమిటీని వేయడం జరుగుతుందని, అందరూ ఇందులో భాగస్వామ్యం కావాలని, ప్రతి పల్లెకు మెపా ను విస్తరింప చేయడమే ముదిరాజ్ లక్ష్యమన్నారు. అనంతరం కుల పెద్దమనిషి దండు రవి ముదిరాజ్ మాట్లాడుతూ త్వరలో గ్రామంలోని ముదిరాజ్ సొసైటీ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసుకొని సమాచారం అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో దండు రవి,తెప్ప శంకర్,జెట్టబోయిన రాజు,దండు శ్రీనివాస్, బోల్ల సాయిలు, దండు రాజు,మేక రాజు, గంగరబోయిన నిరంజన్, మేక నవీన్,దండు అఖిల్,తెప్ప చిన్ని, దండు రాజు,కరుణాకర్, డా.దండు రాజేందర్ లతో ముదిరాజ్ సబ్యులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న మహబూబ్ నగర్ డిపో ఆర్టీసీ ఉద్యోగులు

*మార్చి 06, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

గత కొద్ది రోజుల క్రితం నర్సంపేట డిపో కండక్టర్ బొమ్మ రాజ్ కుమార్ బ్రెయిన్ స్ట్రోక్ తో చనిపోయి రాజ్ కుమార్ కుటుంబం ఆర్థికంగా చితికిపోయి భార్య ఇద్దరు పిల్లలతో రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. వారి పరిస్థితిని డిపో కండక్టర్ గొలనకొండ వేణు సోషల్ మీడియా ద్వారా, కండక్టర్ ఐక్యవేదిక



గ్రూపుల ద్వారా విస్తృత ప్రచారం చేసి అందరికీ తెలియజేయగా స్పందించిన మహబూబ్ నగర్ డిపో ఉద్యోగులు రాజ్ కుమార్ కుటుంబ ఆవేదనను పిల్లల బాధను చూసి చలించిపోయారు. మహబూబ్ నగర్ డిపోకు చెందిన సీనియర్ కండక్టర్ చిన్నమ్మ అలియాస్ చిట్టక్క తన తోటి ఉద్యోగులు నాగేందర్, ఇతరుల సహాయంతో 26 వేల 200 వందల రూపాయలను మహబూబ్ నగర్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఎం. లక్ష్మీ ్మ ధర్మ, మరియు మహబూబ్ నగర్ డిపో మేనేజర్ అశోక్ కుమార్ ద్వారా ఇతర అధికారుల అనుమతితో ఆన్లైన్ ద్వారా ఆర్థిక సహాయం అందించి ఆర్టీసీ ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలిచారు. తమ విధులు నిర్వహిస్తూనే మానవత్వం అన్నిటికంటే గొప్పది అని ఈ సంఘటనను వారు గుర్తు చేశారు. రాజ్ కుమార్ కుటుంబం పట్ల వారు చూపిన ఈ ఔదార్యం కు నర్సంపేట డిపో కార్మికుల తరఫున ప్రతి ఒక్కరు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని కండక్టర్ గొలనుకొండ వేణు వేణు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ..

*హన్మకొండ బ్యూరో.మార్చి 6.*

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా శ్రీమతి



ఎర్రబెల్లి స్వర్ణ నియామక ప్రతిపాదనకు కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదం తెలిపింది. ఈ నియామకాన్ని గౌరవనీయ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆమోదించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ను బలోపేతం చేయడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆమె నియామకంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు

# తొర్రూరు వార్త

## చిన్న నాగారం మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక

*ఇనుగుర్తి, మార్చి 6, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చిన్న నాగారం గ్రామంలో మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ సంఘ భవనంలో జరిగిన ఈ సమావేశంలో కుల బాంధవులందరూ కలిసి నూతన కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షులుగా గుండ్ల వెంకన్న (లక్ష్మయ్య)



ఉపాధ్యక్షులుగా గుండ్ల వెంకన్న, గుండ్ల జంపయ్య, ప్రధాన కార్యదర్శిగా గుండ్ల రమేష్, కోశాధికారిగా గుండ్ల నరసయ్య, సహాయ కార్యదర్శులుగా గుండ్ల ఎల్లయ్య, గుండ్ల మల్లయ్య లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు గుండ్ల వెంకన్న మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కుల బాంధవులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని మున్నూరు కాపులందరినీ ఐక్యం చేస్తూ, సంఘ అభివృద్ధికి, కులస్తుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సభ్యులు గుండ్ల నర్సయ్య, గుండ్ల యాకయ్య, కార్యవర్గ సభ్యులు నవనందుల సాంబయ్య, ఆకుల వెంకటయ్య, గుండ్ల రాజు, గుండ్ల రాజు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఇనుగుర్తి విద్యార్థులు

*ఇనుగుర్తి, మార్చి 6, ప్రభాతవార్త:*

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఇనుగుర్తికి చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని జీహెచ్ఎస్ మైదానంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ ఎంపికలు నిర్వహించారు. ఈ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన ఇనుగుర్తికి చెందిన 8వ తరగతి విద్యార్థులు మందుల నిఖిల్, బొల్లు సహస్ర రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రతినిధులు తెలిపారు. వీరు ఈ నెల 7, 8, 9 తేదీల్లో నెల్లికుదురు మండలంలోని సేక్రెడ్ హార్ట్ స్కూల్లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులతో పాటు, వారిని ప్రోత్సహించిన ఫిజికల్ డైరెక్టర్ తాళ్ళ ప్రణయ్ని ఎంఈఓ జే. రూపా రాణి, ఇన్ఛార్జ్ హెచ్ఎం అమ్మ యాకయ్య, స్టాఫ్ సెక్రటరీ కిషన్ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రూపా రాణి మాట్లాడుతూ.. "ఇనుగుర్తి క్రీడలకు పుట్టినిల్లు. క్రీడల్లో రాణిస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుంది" అని కొనియాడారు. క్రీడలు ఆడటం వల్ల శారీరక, మానసిక దృఢత్వంతో పాటు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ఇన్ఛార్జ్ హెచ్ఎం అమ్మ యాకయ్య తెలిపారు. అనునిత్యం కష్టపడితే క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని స్టాఫ్ సెక్రటరీ కిషన్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు తెలిపారు.



## అభివృద్ధి అగ్రస్థానంలో నిలుపుతాం

**కొడకండ్ల, మార్చి 6 ప్రభాతవార్త :**

అభివృద్ధిలో మండలాన్ని అగ్రస్థానంలో నిలపడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ అన్నారు. కొడకండ్ల మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు స్థానిక సర్పంచ్‌లతో కలిసి ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు.



మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో రెండు లక్షలతో సైడ్ డ్రైనేజీ, పెద్దబావి తండ గ్రామపంచాయతీలో మూడులక్షలతో ప్రాథమిక పాఠశాలకు కాంపౌండ్‌వాల్, రామన్నగూడెం గ్రామపంచాయతీలో పదిలక్షలతో గ్రామైక్య సంఘ భవనానికి, మొండ్రాయి ఉన్నత పాఠశాలలో 10లక్షలతో కాంపౌండ్ వాల్, రేగులతండాలో పదిలక్షలతో నూతన గ్రామైక్య సంఘానికి, కడగుట్ట తండలో 10లక్షలతో ప్రాథమిక పాఠశాలకు కాంపౌండ్ వాల్, బోడోనికుంట తండాలో 9.5లక్షలతో ప్రాథమిక పాఠశాలకు కాంపౌండ్ వాల్, కొడకండ్ల మండలకేంద్రంలో పదిలక్షలతో గ్రామైక్య సంఘ భవన నిర్మాణం, 10లక్షలతో ఎన్‌హెచ్‌సి, సెంటర్ నిర్మాణం, 30లక్షలతో వీవో గోదాము నిర్మాణాలకు ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఏఎంసీ డైరెక్టర్లు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్స్, మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీలు, వివిధ గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, నాయకులు, మహిళా సంఘాల అధ్యక్షులు ఐకెపి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**బచ్చన్నపేట, మార్చి 6 ప్రభాతవార్త :**

అంగన్వాడి సేవలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఎండి.ఫిరోజోద్దీన్ అన్నారు. శుక్రవారం



పోచన్నపేట అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడి సేవలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని, అలాగే పిల్లలకు గర్భిణీ బాలింతలకు మంచి నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలని సూచించారు. కమిటీ చైర్‌పర్సన్‌గా సర్పంచ్, ఉపసర్పంచ్ ఉమేష్ చంద్ర, అంగన్వాడీ టీచర్లు,ఆయాలు, ఆశా వర్కర్లు, గర్భిణీ బాలింతలు పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్

**నర్మెట, మార్చి 6 ప్రభాతవార్త :**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డాక్టర్ పగిడిపాటి రాజు మాట్లాడుతూ గ్రామం బాగుంటనే మనుషులు ఆరోగ్యంగా ఉంటారని, అలాగే గ్రామంలో ప్రతీఒక్కరు తన సొంత ఇల్లును ఎలా శుభ్రంగా ఉంచుకుంటారో అలాగే గ్రామంలో ఉన్న పరిసర ప్రాంతాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సోక్కంఅనిల్, వార్డు సభ్యులు కందుల శ్వేత సుధాకర్, గౌరబోయిన కళ్యాణి, రాజు, నక్క సుధాకర్, రాజబోయిన జహంగీర్, వల్లంపట్ల చిరంజీవి, కూకట్ల శ్రీవాణి, శ్రీకాంత్, బుడ్డ సునీత, ప్రేమ్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామయువకులు పాల్గొన్నారు.



## ప్రపంచ సవాళ్లకు అనుగుణంగా ఆవిష్కరణలు రావాలి

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 6 ప్రభాతవార్త :**

"వాస్తవ ప్రపంచ సవాళ్లకు అనుగుణంగా ఆవిష్కరణలు రావాలి" అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అన్నారు. శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో నిర్వహించిన రూబీ జెస్ట్-2026 టెక్నికల్ ఫెస్టివల్" కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా




హాజరై ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.భిక్షాలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ, సమస్య పరిష్కార నైపుణ్యం, విమర్శనాత్మక ఆలోచనలే ఆధునిక సాంకేతిక ఆవిష్కరణలకు మూలమని తెలిపారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. వరంగల్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన ఆచార్య కిరణ్‌కుమార్ మాట్లాడుతూ, ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులు జట్టు భావనతో కలిసి పనిచేసే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ అర్చన, కన్వీనర్ డాక్టర్ సురేందర్‌తో పాటు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేయూలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 6 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 10 రోజుల "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో మొదటి భాగంగా



కాకతీయ యూనివర్సిటీలోని వివిధ కళాశాలలు, విభాగాలు కార్యాలయాలలో క్లీన్ అండ్ కార్యక్రమంలో విభాగాల అధ్యాపకులు బోధనేతర సిబ్బంది చురుకుగా పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు. తదుపరి కార్యక్రమాలలో భాగంగా యూనివర్సిటీ క్యాంపస్‌లోని కార్యాలయాలు, విభాగాలు, హాస్టళ్లలో విస్తృతంగా శుభ్రత కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు, ఫైల్స్ నిర్వహణ, ల్యాబొరేటరీల సక్రమ నిర్వహణ వంటి అంశాలను కూడా "ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక" కింద అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు సిబ్బందికి సర్క్యులర్‌ల రూపంలో కార్యాచరణ ప్రణాళికను ఇప్పటికే అందజేసినట్లు రిజిస్ట్రార్ తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**దుగ్గొండి, మార్చి 6, ప్రభాతవార్త**

మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు, పిఆర్ ముదిరాజ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు తాళ్ళ రవీందర్ ముదిరాజ్ తల్లి సుగుణమ్మ దశదిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ బీసీ సంఘం నాయకులతో కలిసి పాల్గొని సుగుణమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, బహుజన జిల్లా నాయకుడు కొమ్ముక బాబు, బీసీ నాయకులు ఈర్ల రమేష్ ముదిరాజ్, పాండవుల వెంకటేశ్వర్లు ముదిరాజ్, పాండవుల మహేష్ ముదిరాజ్, ఆడెపు రమేష్, బహుజన నాయకులు వశపాక సాయిబాబా, కొమ్ముక విజేందర్ తదితరులు పాల్గొన్నారు.






## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**గూడూరు, మార్చి 6 ప్రభాతవార్త**

గూడూరులోని పాకాల వాగు రోడ్డుకు చెందిన పులి రామక్క ఇటీవల



అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులనుగౌడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పరామర్శించారు. ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో అనిల్ కిషోర్, రామకృష్ణ, సందీప్, రాజు, అజయ్, రంజిత్, చాణక్య, వేణు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

**గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త**

గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెర గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఓర్సు బిక్షపతి, డాక్టర్ రాజేందర్ సోదరుల తల్లి



మైసమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా సర్పంచ్ సునీతకొమ్మాలు నాయక్ ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. మైసమ్మ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. సర్పంచ్ వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ చంటి స్వామి, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డిరసూల్ లతో పాటు రాసమల్ల యాకయ్య, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసాలు

**కొడకండ్ల, మార్చి 6 ప్రభాతవార్త :**

కొడకండ్ల మండలకేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలు 1,2,3,4లలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రీస్కూల్ పిల్లలకు స్కూల్ యూనిఫామ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ మాట్లాడుతూ బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలకు చక్కటి పోషక పదార్థాలు అందిస్తున్నారన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆశవర్కర్లు ఎనలేని సేవలు చేస్తున్నారని కొనియాడారు. సెంటర్‌లలో కనీస వసతులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో సత్యవతి, సూపర్వైజర్ సరళ, ఉపసర్పంచ్ ఎండీ షన్న, వార్డు సభ్యుడు వంశీకృష్ణ, అంగన్వాడీ టీచర్లు ఉప్పల సరిత, ఉప్పలక్ష్మి, మహమూద, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# లక్ష్యంతో కృషి చేస్తేనే విజయాలు సాధ్యం

## కాటారం డీఎస్పీ సూర్యనారాయణ

### అలరించిన ఆదర్శ వైభవ్ వేడుకలు

**కాటారం, మార్చి 6, ప్రభాతవార్త**

ఉన్నత లక్ష్యంతో కష్టపడి చదివితేనే జీవితంలో విజయాలు సాధ్యమవుతాయని కాటారం డీఎస్పీ సూర్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ లో






10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సందర్భంగా నిర్వహించిన ఆదర్శ వైభవ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, మంచి విలువలను అలవరుచుకుని అన్ని రంగాల్లో రాణించాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రాంతానికి గర్వకారణంగా నిలిచేలా విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గత 36 ఏళ్లుగా



ఎంతోమంది విద్యార్థులను దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయిలో నిలిపిన ఆదర్శ విద్యా సంస్థల సేవలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత ఆకట్టుకున్నాయి. అనంతరం పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్కూల్ లో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన




పూర్వ విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ హై స్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల సబ్సిడీలపై రైతులకు అవగాహనా

### ఎంఐడిహెచ్ పథకం కింద శిక్షణా సమావేశం

**మహాముత్తారం, మార్చి 6, ప్రభతవార్త**



మహాముత్తారం మండలం బోర్లగూడెం రైతు వేదికలో శుక్రవారం ఉద్యానశాఖ సమగ్రాభివృద్ధి ( ఎంఐడిహెచ్ ) పథకం కింద ఉద్యాన శాఖ అధికారి వై. మని అధ్యర్థంలో రైతులకు అవగాహనా మరియు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమం ద్వారా పండ్ల పంటల సాగుకు సంబంధించిన సబ్సిడీలు, వ్యవసాయ యాంత్రీకరణ, కూరగాయల సాగు మరియు మల్చింగ్ పై వివరణాత్మక సమాచారం అందించారు.సబ్సిడీలు మరియు సాగు పద్ధతులపై దృష్టికార్యక్రమంలో పండ్లు, కూరగాయలు వంటి ఉద్యానవన పంటల సాగు మరియు నిర్వహణ పద్ధతులను వివరించారు. ప్రభుత్వ సబ్సిడీలను ఎలా పొందాలి, వ్యవసాయ యంత్రాలు ఉపయోగించడం ద్వారా ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. మల్చింగ్ టెక్నాలజీతో మట్టి పొడి నివారణ, నీటి ఆదా వంటి ఆధునిక పద్ధతులు కూడా చర్చించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మహాముత్తారం తహసీల్దార్ దండు శ్రీనివాస్, ఎంపీడీఓ నిశాంత్, హెచ్ఈఓ రామదాస్, కనుకునూరు, ముకునూరు మరియు రేగులగూడెం సర్పంచలు పాల్గొన్నారు. 50 మందికి పైగా రైతులు హాజరై, ప్రశ్నలు అడిగి, సలహాలు పొందారు. ఈ కార్యక్రమం రైతుల ఆదాయం పెరగడానికి, ఆధునిక వ్యవసాయ పద్ధతుల అమలుకు దోహదపడుతుందని అధికారులు తెలిపారు.

## హౌసింగ్ ఏఈపై దాడి అంటూ సోషల్ మీడియాలో వైరల్...!?

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన..!

### అధికారుల స్పందన కోసం ఎదురుచూపులు...!

**మహాదేవపూర్, మార్చి 6, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ఉమ్మడి మండలంలో హౌసింగ్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న సందీప్‌పై దాడి జరిగినదంటూ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మూడు రోజుల క్రితం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చి చర్చనీయాంశంగా మారింది. ఇందిరమ్మ ఇళ్ల కొలతల్లో తేడాతోనే ఏఈపై చేయి చేయించుకున్నారా..? హౌసింగ్ కార్యక్రమం కింద ఇందిరమ్మ ఇళ్ల కొలతల విషయంలో అసమ్మతి తలెత్తిందా అనేది తెలియాల్సి ఉంది. ఈ విషయంపై ఏఈ సందీప్‌తో వాదన ఏర్పడటంతో, హౌసింగ్ డీఈ చేయి చేయించుకున్నారని సందీప్ ఆరోపించాడు. ఈ ఘటన స్థానికంగా ఉద్రిక్తతకు దారితీసింది. మహాదేవపూర్ సర్పంచ్ హసీనా బాను ముందు సందీప్ బైఠాయించి తీవ్ర నిరసన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా ఘటన వివరాలు చర్చించగా, సమస్య పరిష్కారానికి చర్చ జరిగింది. అయినప్పటికీ, నిరసన వీడియో సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతూ వివాదాస్పదంగా మారింది. ఈ ఘటనపై జిల్లా అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది. స్థానికులు శీఘ్ర చర్యలు పలుకుతున్నారు. హౌసింగ్ కార్యక్రమాల్లో అవినీతి ఆరోపణలు తలెత్తుతున్న నేపథ్యంలో ఈ సంఘటన మండల స్థాయిలో చర్చకు రేకెత్తించింది.

### జిల్లా ఉప సర్పంచ్‌ల సంఘం

## ఉపాధ్యక్షుడిగా చెమ్మాల సుధీర్ కుమార్ ఎన్నిక

### ఉప సర్పంచ్‌ల హక్కుల సాధనే లక్ష్యం

**మహదేవపూర్, మార్చి 6, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా సమావేశం భూపాలపల్లి లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా, జిల్లా ఉపాధ్యక్షులుగా కాళేశ్వరం ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక అనంతరం సుధీర్ కుమార్ మాట్లాడుతూ..తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లాలోని ఉప సర్పంచ్‌లకు సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పంచాయతీల్లో ఉప సర్పంచ్‌లు



ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఉప సర్పంచ్‌లు, ఫోరం గౌరవ ప్రతినిధులు మరియు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన సుధీర్ కుమార్‌ను పలువురు శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు.




## రైతులకు యాంత్రిక పనిముట్ల పంపిణి

**నెక్కొండ, మార్చి 6, ప్రభాతవార్త**

యాంత్రీకరణ పథకంలో భాగంగా రైతులకు రోటవేటర్లు , స్ప్రేయర్లు , వరిగడ్డి కట్టలు కట్టే యంత్రాలు, 11 చాళ్ల నాగళ్ళు మొదలైన 86 వివిధ పరికరాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సంపేట పాలాయి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, నెక్కొండ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ గ్రామ సర్పంచ్ హరి ప్రసాద్ పంపిణీ చేశారు. అలాగే వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) లో భాగంగా, వ్యవసాయంలో రైతులకు సామర్థం, నైపుణ్యత పెంపు, మద్దతు సేవలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం, రైతు వేదిక నెక్కొండలో నిర్వహించారు. ముఖ్యఅతిథి పాలయి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం, ఎన్నో సంవత్సరాలుగా వ్యవసాయ యంత్ర పరికరాలు సబ్సిడీ పైన రైతులకు అందించడం నిలిపివేసింది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, వ్యవసాయ యంత్ర పరికరాల సబ్సిడీ పథకాన్ని పునరుద్ధరించిందన్నారు. దానిలో భాగంగా ఈరోజు 16.5 లక్షల రూపాయల లబ్ధికి సంబంధించిన 86 మంది రైతులకు యంత్ర పరికరాలు సబ్సిడీ పైన అందించడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి, మొత్తం నియోజకవర్గ రైతులకు గాను 95 లక్షల రూపాయల విలువగల సబ్సిడీ యంత్ర పరికరాలను ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల వివిధ గ్రామాల సర్పంచులు, నెక్కొండ మండల రైతులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

### - మెనూప్రకారం భోజనం అందించాలి

### - జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

**బచ్చన్నపేట, మార్చి 6 ప్రభాతవార్త :**



జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం బచ్చన్నపేట మండలకేంద్రం పరిధిలోగల కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గల కిచెన్‌ను సందర్శించి కూరగాయలు తాజాగా ఉన్నాయా లేదా అని, అలాగే వంటసరుకుల నాణ్యతను, గుడ్లను నీటిలోవేసి వాటినాణ్యతను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పాఠశాలను ప్రతీరోజూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు గురించి ఎస్ఓను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఉదయం అల్పాహారం ఏం పెట్టారు.. ఎలా ఉంది అని ఆరాతీశారు. మెనూ ప్రకారం విద్యార్థులకి పౌష్టికాహారం అందించాలన్నారు. ఎస్ఓ గీత, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

### పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

**మహాదేవపూర్, మార్చి 6, ప్రభాతవార్త**

మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని మైనార్టీలకు తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోటి 45 లక్షల రూపాయల నిధులు మంజూరు పట్ల మహాదేవపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేశారు. ఉమ్మడి మండలంలో ముస్లింలకు నిధులు కురిపించిన సందర్భంగా మైనార్టీ సోదరులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు,చల్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్, విలాస్ రావు, అస్సర్ ఖురేషి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

